


RNI No. APTEL/2008/23088

# తెలంగాణ పత్రిక

TELANGANA PATRIKA
TELUGU DAILY

తెలుగు దిన పత్రిక

నిజం మా నిజన్

Epaper.Telanganapatrika.in

తెలంగాణ పత్రిక
TELANGANA PATRIKA TELUGU DAILY
నిజం మా నిజన్
18వ వసంతంలోకి

EDITOR :BOORLA VENKATESHAM KARIMNAGAR VOLUME:18 ISSUE:40 WEDNESDAY,JULY 8,2026 PAGES:12 COST: 5 /-

ఎడిటర్ : బూర్ల వెంకటేశం కరీంనగర్ సంపుటి :18 సంచిక :40 బుధవారం, జూలై 8, 2026, పేజీలు -12 వెల :5/-


CIRCULATED BY : ADILABAD, ASIFABAD, BHADRADRI KOTHAGUDEM, HYDERABAD, JAGITYAL, JAYASHANKER, JOGULAMBA, KAMAREDDY, KHAMMAM, MAHABUBABAD, MAHABOOBNAGAR, MANCHIRYAL, MEDCHAL, MALKAJGIRI, NAGARKARNOOL, NALGONDA, NIRMAL, NIJAMABAD, RAJANNA SIRCILLA, RANGAREDDY, SANGA REDDY, SIDDIPET, SURYAPET, VIKARABAD, WANAPARTHY, WARANGAL (RURAL), WARANGAL (URBAN), YADADRI


# కాళేశ్వరం ప్రాజెక్టుపై సీఎం రేవంత్ పవర్‌పాయింట్ ప్రజెంటేషన్



తెలంగాణ పత్రిక : కాళేశ్వరం ప్రాజెక్టు విషయంలో గత బీఆర్ఎస్ ప్రభుత్వం, మాజీ సీఎం కేసీఆర్‌పై తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నిప్పులు చెరిగారు. కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మాణ లోపాలు, ప్రస్తుత పరిస్థితులు, ప్రాజెక్టు రీడిజైన్, నిర్మాణంలో అవినీతి వంటి అంశాలను ప్రజాభవన్ వేదికగా పవర్‌పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా రేవంత్ రెడ్డి వెల్లడించారు. ఈ సందర్భంగా కాళేశ్వరం ప్రాజెక్టుపై ఆనాడే రిటైర్డ్ ఇంజనీర్ల కమిటీ అభ్యంతరం తెలిపిందని.. ఆ కమిటీ నివేదికను కేసీఆర్ తొక్కిపెట్టారని ముఖ్యమంత్రి పేర్కొన్నారు. కేసీఆర్ తనకు నచ్చినట్లు రిపోర్టు వచ్చేలా బాధ్యతలను వ్యాప్కోస్‌కు అప్పగించారని సీఎం రేవంత్ ఆరోపించారు. రూ.38 వేల కోట్లు ఖర్చయ్యే ప్రాజెక్టును రూ.లక్ష కోట్లకు పెంచారని ఆయన విమర్శించారు. నివేదిక మారినా ఆయకట్టు ఏ మాత్రం మారలేదన్నారు. ప్రాజెక్టుపై కొన్ని అపోహలను ప్రతిపక్షం సృష్టించిందని, అవి తప్పని అన్ని ఆధారాలతో సహా చూపించామన్నారు. ఈ మేరకు కాళేశ్వరంపై నిపుణుల కమిటీ నివేదికను ప్రజల ముందుంచామని రేవంత్ పేర్కొన్నారు. ఉమ్మడి మిగతా2లో

# సింగరేణికి మరో 2 బొగ్గు బ్లాక్‌ల కేటాయింపు..



కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి ప్రకటన -సింగరేణికి నైనీ కోల్ బ్లాక్ -తాడిచెర్ల-2 బ్లాక్ కూడా కేటాయింపు -బొగ్గు ఉత్పత్తి పెంచాలని సూచన -నైనీలో 35 ఏళ్లకు సరిపడా నిల్వలు -రూ.75 వేల కోట్ల ఆదాయం అంచనా

తెలంగాణ పత్రిక : సింగరేణికి మరో రెండు కీలక బొగ్గు బ్లాక్‌లు దక్కను న్నాయి. ఒడిశాలోని నైనీ కోల్ బ్లాక్‌తో పాటు తాడిచెర్ల-2 కోల్ బ్లాక్‌ను కూడా సింగరేణికి కేటాయిస్తున్నట్లు 2లో

## సింగరేణికి తాడిచర్ల-2 బొగ్గు బ్లాక్ కేటాయింపు

## కేంద్రానికి కృతజ్ఞతలు తెలిపిన డిప్యూటీ సీఎం



హైదరాబాద్, జులై 07: సింగరేణికి తాడిచర్ల-2 బొగ్గు బ్లాక్‌ను కేంద్రం కేటాయించింది. ఈ నేపథ్యంలో కేంద్ర ప్రభుత్వానికి తెలంగాణ ప్రభుత్వం కృతజ్ఞతలు తెలిపింది. మంగళవారం హైదరాబాద్‌లో డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క మాట్లాడుతూ.. ప్రజా మిగతా2లో

# 8 కోట్ల మందికి శుభవార్త..


## పీఎఫ్ ఖాతాలకు వడ్డీ డబ్బు జమ..



**ఇలా బ్యాలెన్స్ చెక్ చేసుకోండి**

తెలంగాణ పత్రిక ప్రతినిధి:
ఈసారి పీఎఫ్ ఖాతాదారులు వడ్డీ చెల్లింపుల కోసం ఎక్కువ కాలం వేచి ఉండాల్సిన అవసరం లేదు. ఈపీఎఫ్ఓ ఇటీవల తన డేటాబేస్‌ను బలోపేతం చేయడం, సాఫ్ట్‌వేర్‌ను అప్‌గ్రేడ్ చేయడం అనే ఒక ప్రధానమైన పనిని పూర్తి చేసింది. ఈ కొత్త సిస్టమ్ అప్‌గ్రేడ్ కారణంగాఎంప్లాయీస్ ప్రావిడెంట్ ఫండ్ ఆర్గనైజేషన్ (EPFO)లోని దాదాపు 8 కోట్ల మంది సభ్యులకు ఒక శుభవార్త. 2025-26 ఆర్థిక సంవత్సరానికి ప్రావిడెంట్ ఫండ్ డిపాజిట్లపై 8.25% వడ్డీ రేటును కేంద్ర ప్రభుత్వం అధికారికంగా ఆమోదించింది. వీలైనంత త్వరగా ఖాతాదారుల ఖాతాలకు వడ్డీ చెల్లింపులను జమ చేయడం ప్రారంభించాలని EPFO తన అన్ని ప్రాంతీయ మిగతా2లో

# విద్యార్థులకు కేంద్రం గుడ్‌న్యూస్



## రూ.33 కోట్లతో కొత్త స్కూళ్లు, కాలేజీలు! ఓపెనింగ్ ఎప్పుడంటే?

తెలంగాణ పత్రిక ప్రతినిధి:
హైదరాబాద్ నగరంలోని మైనార్టీ విద్యార్థులకు కేంద్ర ప్రభుత్వం అదిరిపోయే గుడ్‌న్యూస్ చెప్పింది. విద్యార్థులకు మెరుగైన విద్యా వసతుల ను అందుబాటులోకి తీసుకురానుంది. ప్రధానమంత్రి జన్ వికాస్ కార్యక్రమం హైదరాబాద్‌లో దాదాపు రూ.33 కోట్ల నిధులతో అత్యాధునిక స్కూళ్లు, కాలేజీలు, హాస్టల్ భవనాల నిర్మాణిం చింది. ఇవి త్వరలోనే విద్యార్థులకు అందుబా టులోకి రానున్నాయి హైద రాబాద్‌లోని మైనార్టీ విద్యార్థులకు కేంద్ర ప్రభుత్వం గుడ్‌న్యూస్ చెప్పింది. వారికి మెరుగైన విద్యను అందించే లక్ష్యంతో నగరం లోనిపలు ప్రాంతాల్లో అత్యాధుని వస తులతో స్కూల్, కాలేజీ, హాస్టల్స్‌ను ఏర్పాటు చేసింది. వీటిని త్వరలోనే విద్యార్థులకు అందుబాటు లోకి తేనుం ది. మైనార్టీ వర్గాల సామా జిక, విద్యా రంగాల అభివృద్ధికి, ముఖ్యంగా బాలికల ఉన్నత విద్యను ప్రోత్సహిం చడానికి కేంద్ర ప్రభుత్వ మిగతా2లో

# ఆ 38 మందికి ఉరి..




## అహ్మదాబాద్ వరుస పేలుళ్ల కేసులో గుజరాత్ హైకోర్టు సంచలన తీర్పు..

తెలంగాణ పత్రిక ప్రతినిధి: 2008 అహ్మదాబాద్ వరుస బాంబు పేలుళ్ల కేసులో 38 మంది దోషులకు విధించిన ఉరిశిక్షను గుజరాత్ హైకోర్టు సమర్థించింది. మరో 11 మందికి విధించిన జీవిత ఖైదును కూడా యథాతథంగా కొనసాగిస్తూ కీలక తీర్పు వెలువరించింది. ఉగ్రదాడిలో మరణించిన బాధితుల కుటుంబాలకు రూ.10 లక్షల చొప్పున నష్టపరిహారం చెల్లించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని హైకోర్టు ఆదేశించింది భారతదేశ న్యాయ చరిత్రలో ఉగ్రవాద వ్యతిరేక పోరాటంలో గుజరాత్ హైకోర్టు చారిత్రాత్మక తీర్పునిచ్చింది. 2008లో యావత్ దేశాన్ని దిగ్భ్రాంతికి గురిచేసిన అహ్మదాబాద్ వరుస బాంబు పేలుళ్ల కేసులో 38 మంది దోషులకు ఉరిశిక్ష విధించింది. 2022లో ప్రత్యేక -మిగతా2లో

# గురుకులాలు, హాస్టళ్లలో క్లీన్ అండ్ గ్రీన్‌కు ప్రాధాన్యం




హైదరాబాద్, జులై 07: గురుకులాలు, హాస్టళ్లలో క్లీన్ అండ్ గ్రీన్‌కు ప్రాధాన్యం ఇవ్వాలని ఉన్నతాధికారులకు రోడ్డు, రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ ఆదేశించారు. మంగళవారం ఆయా శాఖల ఉన్నతాధికారులతో మంత్రి పొన్నం ప్రభాకర్ సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రభుత్వ మెనూ తప్పనిసరిగా అమలు చేయాలని అధికారులకు స్పష్టం చేశారు. విద్యార్థుల సంక్షేమంపై డీబీసీవోలు ప్రత్యేక దృష్టి పెట్టాలని సూచించారు. బీసీ స్టడీ సర్కిల్స్ బలోపేతానికి ప్రత్యేక కమిటీ ఏర్పాటు చేస్తున్నట్లు ప్రకటించారు. ఇతర రాష్ట్రాల స్టడీ సర్కిల్స్ విధానాలపై అధ్యయనం చేయాలని ఆదేశించారు. మిగతా2లో

# హుస్సేన్‌సాగర్ ఎఫ్‌టీఎల్‌లో నిర్మాణం..

-సోమాజిగూడలో 17 అంతస్తుల భవన నిర్మాణ అనుమతుల రద్దుకు ప్రతిపాదన
-ప్రాజెక్టు ఆక్యుపెన్సీ సర్టిఫికెట్‌ను నిలిపివేసిన జీహెచ్ఎంసీ
-అధికారుల సంయుక్త తనిఖీల్లో వెలుగులోకి వచ్చిన ఉల్లంఘనలు



తెలంగాణ పత్రిక ప్రతినిధి:
హైదరాబాద్ హుస్సేన్‌సాగర్ పూర్తిస్థాయి నీటిమట్టం (ఎఫ్‌టీఎల్) పరిధిలో అక్రమ నిర్మాణాలు చేపడుతున్నారన్న ఆరోపణలపై ప్రదీప్ కన్‌స్ట్రక్షన్స్‌కు జీహెచ్ఎంసీ (జీహెచ్ఎంసీ) షోకాజ్ నోటీసులు జారీ చేసింది. సోమాజిగూడ రాజ్‌భవన్ 2లో




## సీఎం రేవంత్‌రెడ్డికి మంత్రి కొండా సురేఖ లేఖ

తెలంగాణ పత్రిక ప్రతినిధి:మంత్రిగా తనకు సమాచారం ఇవ్వకుండా కడియం సమీక్ష చేశారని ఫిర్యాదు శాఖ మంత్రిగా అన్ని అధికారాలు మంత్రికే 2లో

# అగ్రిగోల్డ్ బాధితులకు గుడ్ న్యూస్..



## డబ్బు చెల్లింపునకు ప్రభుత్వం రూట్ మ్యాప్ రెడీ

తెలంగాణ పత్రిక ప్రతినిధి: అగ్రిగోల్డ్ బాధితులకు ఆరు నెలల్లో న్యాయం చేస్తామని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం హామీ ఇచ్చింది. ప్రత్యేక కోర్టు ఏర్పాటుతో పాటు, గుర్తించిన ఆస్తుల వేలం ద్వారా రూ.3944 కోట్లు చెల్లించాలని లక్ష్యంగా పెట్టుకుంది. ఆస్తుల పరిరక్షణకు జియో ట్యాగింగ్, సీఐడీ వద్ద ఉన్న బాండ్ల స్వాధీనం, ప్రతి 15 రోజులకు సమీక్ష వంటి కీలక నిర్ణయాలు తీసుకున్నారు.దాదాపు పదేళ్లుగా మిగతా2లో



## కొమ్మిడి నర్సింహారెడ్డి మృతి పట్ల కేసీఆర్ విచారం 2

-రాజకీయాల్లో నీతి, నిజాయతీకి నర్సింహారెడ్డి నిదర్శనంగా నిలిచారన్న కేసీఆర్
-తన వందలాది ఎకరాలను పేదలకు పంచిపెట్టారని కితాబు

## చరిత్ర సృష్టించిన మోదీ.. ఇండోనేషియా పార్లమెంట్‌లో ప్రసంగించిన తొలి భారత ప్రధాని



2

ఇండోనేషియా పార్లమెంట్‌లో ప్రసంగించిన తొలి భారత ప్రధానిగా నరేంద్ర మోదీ రామాయణ, మహాభారత కాలం నుంచి ఇరుదేశాల మధ్య చారిత్రక బంధం ఉందని వ్యాఖ్య

# కాళేశ్వరం ప్రాజెక్టుపై సీఎం రేవంత్ పవర్‌పాయింట్ ప్రజెంటేషన్

ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి, దివంగత వైఎస్ రాజశేఖర్ రెడ్డి జలయజ్ఞంలో భాగంగా ఆనాడు తుమ్మిడిహెట్టి ప్రాజెక్టును తలపెట్టారని సీఎం రేవంత్ రెడ్డి గుర్తు చేశారు. తుమ్మిడిహెట్టి ద్వారా తాగు, సాగునీరు, పరిశ్రమలకు నీటిని అందించాలని లక్ష్యంగా పెట్టుకున్నారని ముఖ్యమంత్రి పేర్కొన్నారు. డాక్టర్ బీఆర్ అంబేద్కర్ ప్రాణహిత-చేవెళ్ల ప్రాజెక్టుగా ఆనాడు నామకరణం చేశారని, 16 లక్షల ఎకరాల ఆయకట్టుకు నీటిని అందించాలని లక్ష్యంగా పెట్టుకున్నారని చెప్పుకొచ్చారు. అయితే, మహారాష్ట్రలోని కొన్ని గ్రామాలు ముంపునకు గురవుతాయని అభ్యంతరాలు వచ్చాయని ఆయన తెలిపారు. ఉత్తర తెలంగాణ నుంచి దక్షిణ తెలంగాణ వరకు గోదావరి నీటిని తరలించాలని ఆనాడే వైఎస్ఆర్, కాంగ్రెస్ కృషి చేసిందని రేవంత్ రెడ్డి చెప్పుకొచ్చారు. బీఆర్ఎస్ అధికారంలోకి వచ్చిన తర్వాత కమీషన్ల కోసం కేసీఆర్ ప్రాజెక్టు రీడిజైన్ చేశారని ఆరోపించారు. కేసీఆర్, కేటీఆర్ ఇంజనీర్లు కాదని, మానిప్యులేటర్లని సీఎం రేవంత్ రెడ్డి ఆగ్రహించారు. అబద్ధాలతో మభ్యపెట్టడమే వారిద్దరి నైపుణ్యమని ఎద్దేవా చేశారు. ఆ విషయంలో వారికి వారే సాటి అని ఎద్దేవా చేశారు. మరోవైపు ప్రాజెక్టు అంచనా రూ.1.47 లక్షల కోట్లకు చేరిందని కాగ్ తెలిపిందన్నారు సీఎం. అబద్ధాల రావుల మాటలను నాటి గవర్నర్ నమ్మారని ఆయన చెప్పుకొచ్చారు. డబ్బులు కొల్లగొట్టాలన్న ఆశతో ప్రాజెక్టును ప్రారంభించారని సీఎం రేవంత్ ధ్వజమెత్తారు. పక్క రాష్ట్రాల ముఖ్యమంత్రులను తీసుకొచ్చి మరీ యజ్ఞాలు చేశారని విమర్శించారు. కట్టిన ఏడాదిలోపే మేడిగడ్డ కుంగిపోయిందని, నాటి ప్రాజెక్టు ఏఈనే లోపాలను బయటపెట్టారన్నారు. సమస్యను గుర్తించకపోవడం వల్లే కూలిపోయిందని, 2022లో వరదలకు కన్నెపల్లి పంప్‌హౌస్ మునిగిపోయిందన్నారు.

# 8 కోట్ల మందికి శుభవార్త.. పీఎఫ్ ఖాతాలకు వడ్డీ డబ్బు జమ..

ఈసారి పీఎఫ్ ఖాతాదారులు వడ్డీ చెల్లింపుల కోసం ఎక్కువ కాలం వేచి ఉండాల్సిన అవసరం లేదు. ఈపీఎఫ్ఓ ఇటీవల తన డేటాబేస్‌ను బలోపేతం చేయడం, సాఫ్ట్‌వేర్‌ను అప్‌గ్రేడ్ చేయడం అనే ఒక ప్రధానమైన పనిని పూర్తి చేసింది. ఈ కొత్త సిస్టమ్ అప్‌గ్రేడ్ కారణంగాఎంప్లాయీస్ ప్రావిడెంట్ ఫండ్ ఆర్గనైజేషన్ లోని దాదాపు 8 కోట్ల మంది సభ్యులకు ఒక శుభవార్త. 2025-26 ఆర్థిక సంవత్సరానికి ప్రావిడెంట్ ఫండ్ డిపాజిట్లపై 8.25% వడ్డీ రేటును కేంద్ర ప్రభుత్వం అధికారికంగా ఆమోదించింది. వీలైనంత త్వరగా ఖాతాదారుల ఖాతాలకు వడ్డీ చెల్లింపులను జమ చేయడం ప్రారంభించాలని జూఖీా తన అన్ని ప్రాంతీయ కార్యాలయాలను కొత్త వ్యవస్థ డబ్బు బదిలీలను వేగవంతం: ఈసారి పీఎఫ్ ఖాతాదారులు వడ్డీ చెల్లింపుల కోసం ఎక్కువ కాలం వేచి ఉండాల్సిన అవసరం లేదు. ఈపీఎఫ్ఓ ఇటీవల తన డేటాబేస్‌ను బలోపేతం చేయడం, సాఫ్ట్‌వేర్‌ను అప్‌గ్రేడ్ చేయడం అనే ఒక ప్రధానమైన పనిని పూర్తి చేసింది. ఈ కొత్త సిస్టమ్ అప్‌గ్రేడ్ కారణంగా, ఈసారి వడ్డీ బదిలీ ప్రక్రియ చాలా వేగంగా జరుగుతుంది. గతంలో, నిధులు సభ్యులందరి ఖాతాలకు చేరడానికి ఒకటి నుండి రెండు నెలల సమయం పట్టేది. కానీ ఇప్పుడు ఈ ప్రక్రియ చాలా తక్కువ సమయంలో పూర్తవుతుందని భావిస్తున్నారు. ఈపీఎఫ్‌వో సభ్యులకు ప్రభుత్వం 8.25% వడ్డీ రేటును కొనసాగించడం ఇది వరుసగా మూడవ సంవత్సరం. ఈ రేటును ఈ ఏడాది మార్చిలో జూఖీా సెంట్రల్ బోర్డ్ ఆఫ్ ట్రస్టీస్ (జడీ) సిఫార్సు చేయగా, జూన్‌లో ఆర్థిక మంత్రిత్వ శాఖ దీనికి తుది ఆమోదం తెలిపింది.

# విద్యార్థులకు కేంద్రం గుడ్‌న్యూస్.. రూ.33 కోట్లతో కొత్త స్కూళ్లు, కాలేజీలు

ముఖ్యంగా బాలికల ఉన్నత విద్యను ప్రోత్సహించడానికి కేంద్ర ప్రభుత్వ నిధులతో నగరంలోని వివిధ కీలక ప్రాంతాలలో విద్యా సంస్థలు,హాస్టల్స్ నూతన భవనాలు నిర్మించారు. సబ్‌కా సాథ్, సబ్‌కా వికాస్, సబ్‌కా విశ్వాస్ అనే నినాదంతో ముందుకు సాగుతున్న మోదీ ప్రభుత్వం, మైనార్టీ విద్యార్థులకు సమాన అవకాశాలు కల్పించేందుకు ఈ మౌలిక వసతులను కల్పించింది. ముఖ్యంగా నాంపల్లి, బజార్‌ఘాట్ వంటి మైనార్టీలు ఎక్కువగా ఉన్న ప్రాంతాలలో బాలికల విద్యా సంస్థలు, హాస్టళ్లను ఏర్పాటు చేయడం ద్వారా ముస్లిం, ఇతర మైనార్టీ విద్యార్థినుల డ్రాపౌట్ రేటు గణనీయంగా తగ్గుతుందని, వారి ఉన్నత చదువులకు ఇవి ఎంతగానో ఉపయోగపడుతుంది విద్యాశాఖ,కేంద్ర ప్రభుత్వం భావిస్తుంది నగరంలోని వివిధ ప్రాంతాల్లో ఉన్న స్కూల్, కాలేజ్, హాస్టల్స్ ఇవేమైనారిటీ బాలుర రెసిడెన్షియల్ స్కూల్: నగరంలోని షేక్‌పేట్ మండలం పరిధిలోని ఇబ్రహీంబాగ్, గోల్కొండ ప్రాంతంలో 20 కోట్ల వ్యయంతో అధునాతన వసతులతో పాఠశాల భవనాన్ని నిర్మించారు. మైనారిటీ బాలికల హాస్టల్ భవనం: ఇక నాంపల్లి మండలం బజార్‌ఘాట్ ప్రాంతంలో విద్యార్థినుల వసతి కోసం 4.5 కోట్లతో సురక్షితమైన, అత్యాధునిక హాస్టల్ భవనాన్ని అందుబాటులోకి తెచ్చారు. మైనారిటీ బాలికల జూనియర్ కాలేజీ: నాంపల్లిలో మైనార్టీ విద్యార్థినుల విద్యావకాశాలను మెరుగుపరిచేందుకు 4.25 కోట్ల వ్యయంతో జూనియర్ కాలేజీ భవనాన్ని నిర్మించారు. మైనారిటీ బాలికల జూనియర్ కాలేజీ: బజార్‌ఘాట్ (నాంపల్లి మండలం) ప్రాంతంలో మరో మహిళా జూనియర్ కాలేజీ భవనాన్ని 4.25 కోట్ల నిధులతో నిర్మించారు.

# ఆ 38 మందికి ఉరి.. అహ్మదాబాద్ వరుస పేలుళ్ల కేసులో గుజరాత్ హైకోర్టు సంచలన తీర్పు..

2022లో ప్రత్యేక ట్రయల్ కోర్టు విధించిన మరణశిక్షలను ఉన్నత హైకోర్టు సమర్థించింది. ఒకే కేసులో ఇంత పెద్ద సంఖ్యలో నిందితులకు ఉరిశిక్ష ఖరారు కావడం భారత న్యాయవ్యవస్థ చరిత్రలోనే ఇది మొదటిసారి. ట్రయల్ కోర్టు ఇచ్చిన ఈ తీర్పును సవాలు చేస్తూ దాఖలైన అప్పీళ్లను, అలాగే మరణశిక్షల ఖరారు పిటిషన్లను గుజరాత్ హైకోర్టు సమగ్రంగా విశ్లేషించింది. డిజిటల్ ఆధారాలు, ఫోరెన్సిక్ నివేదికలు, నిందితుల కాల్ డేటా రికార్డులను పరిశీలించిన తర్వాత.. దిగువ కోర్టు ఇచ్చిన తీర్పు చట్టబద్ధమైనదని ఉన్నత న్యాయస్థానం స్పష్టం చేసింది. దోషులకు శిక్షల ఖరారుతో పాటు, ఉగ్రదాడిలో సర్వస్వం కోల్పోయిన కుటుంబాల పట్ల న్యాయస్థానం మానవీయ కోణంలో స్పందించింది. ఉగ్రదాడిలో ప్రాణాలు కోల్పోయిన అమాయక పౌరుల కుటుంబాలకు ఒక్కొక్కరికి రూ. 10 లక్షల చొప్పున నష్టపరిహారం చెల్లించాలని హైకోర్టు గుజరాత్ ప్రభుత్వానికి కీలక ఆదేశాలు జారీ చేసింది. అలాగే తీవ్రంగా గాయపడిన వారికి కూడా తగిన ఆర్థిక సహాయం అందించాలని పేర్కొంది.కేసు నేపథ్యం 2008 జూలై 26వ తేదీన అహ్మదాబాద్ నగరం కేవలం 70 నిమిషాల వ్యవధిలో 21 వరుస బాంబు పేలుళ్లతో దద్దరిల్లింది. ఈ భీకర ఉగ్రదాడిలో 56 మంది అమాయక పౌరులు ప్రాణాలు కోల్పోగా, 200 మందికి పైగా తీవ్రంగా గాయపడ్డారు. ప్రజలు రద్దీగా ఉండే మార్కెట్లు, బస్సు స్టాండ్లు, చివరకు క్షతగాత్రులకు చికిత్స అందిస్తున్న సివిల్ ఆసుపత్రి ప్రాంగణాన్ని కూడా ఉగ్రవాదులు లక్ష్యంగా చేసుకున్నారు. ఇండియన్ ముజాహిదీన్ (×వీ), నిషేధిత స్టూడెంట్స్ ఇస్లామిక్ మూవ్‌మెంట్ ఆఫ్ ఇండియా (ా×వీ×) సంస్థలకు చెందిన ఉగ్రవాదులు ఈ ఘాతుకానికి ఒడిగట్టినట్లు విచారణలో తేలింది. 2002 గుజరాత్ అల్లర్లకు ప్రతీకారంగానే ఈ దాడులు ప్లాన్ చేసినట్లు నిరూపితమైంది. ఈ కేసులో గుజరాత్ పోలీసులు, ప్రత్యేక విచారణ బృందాలు (ా×) దేశవ్యాప్తంగా విస్తరించిన ఉగ్రవాద నెట్‌వర్క్‌ను ఛేదించాయి2022లోనే ప్రత్యేక కోర్టు తీర్పు అహ్మదాబాద్ వరుస పేలుళ్ల కేసులో దాదాపు 14 ఏళ్ల సుదీర్ఘ విచారణ, 1,100 మందికి పైగా సాక్షుల విచారించిన అనంతరం ప్రత్యేక సిబిఐ కోర్టు 49 మందిని దోషులుగా తేల్చింది. అందులో 38 మందికి ఉరిశిక్ష మరో 11 మందికి జీవిత ఖైదు విధిస్తూ సంచలన తీర్పునిచ్చింది. తాజాగా హైకోర్టు సైతం హైకోర్టు తీర్పును సమర్థించడంతో దోషులకు మరోసారి ఉరిశిక్ష ఖరారైంది. హైకోర్టు తీర్పు అమలు అవుతుందా లేక దోషులు అత్యున్నత న్యాయస్థానం సుప్రీంకోర్టు ఆశ్రయిస్తారా..? ఈ కేసులో ఇంకా ఏం జరగబోతుంది.. అనేది వేచిచూడాల్సిందే.

# హుస్సేన్‌సాగర్ ఎఫ్‌టీఎల్‌లో నిర్మాణం.. ప్రదీప్ కన్‌స్ట్రక్షన్స్‌కు నోటీసులు

సోమాజిగూడ రాజ్‌భవన్ రోడ్డులో సదరు సంస్థ నిర్మిస్తున్న 17 అంతస్తుల నివాస సముదాయానికి మంజూరు చేసిన నిర్మాణ అనుమతులను ఎందుకు రద్దు చేయకూడదో వివరణ ఇవ్వాలని ఆ నోటీసులో పేర్కొంది. ప్రదీప్ కన్‌స్ట్రక్షన్స్ అధినేత ప్రదీప్ రెడ్డి బద్వేలు ఆధ్వర్యంలో ఈ ప్రాజెక్టు నిర్మాణం జరుగుతోంది. రెండు సెల్లార్లు, స్టిల్ట్ పార్కింగ్‌తో పాటు 17 అంతస్తులతో కూడిన రెండు టవర్లను ఇక్కడ నిర్మిస్తున్నారు. అయితే, ఈ నిర్మాణంలో కొంత భాగం హుస్సేన్‌సాగర్ ఎఫ్‌టీఎల్ పరిధిలోకి వస్తోందని అధికారులు గుర్తించారు. ఈ నిర్మాణానికి సంబంధించి సాగునీటి పారుదల (ఇరిగేషన్) శాఖ నుంచి ఎటువంటి ముందస్తు అనుమతులు తీసుకోలేదని వెల్లడైంది. ఇరిగేషన్ శాఖ నుంచి వచ్చిన ఫిర్యాదు మేరకు సోమవారం 'హైడ్రా' కమిషనర్ ఏ.వి. రంగనాథ్, జీహెచ్‌ఎంసీ కమిషనర్ ఆర్.వి. కర్ణన్, హైదరాబాద్ కలెక్టర్ డాక్టర్ ప్రియాంక అల సంయుక్తంగా ఈ ప్రాజెక్టును తనిఖీ చేశారు. ఎఫ్‌టీఎల్ పరిధిలో నిర్మాణానికి తాము ఎటువంటి అనుమతులు మంజూరు చేయలేదని ఇరిగేషన్ శాఖ అధికారులు ఈ సందర్భంగా స్పష్టం చేశారు. ఈ నేపథ్యంలో, జీహెచ్‌ఎంసీ చట్టంలోని సెక్షన్ 450 ప్రకారం నిర్మాణ అనుమతులను రద్దు చేసే ప్రక్రియను అధికారులు ప్రారంభించారు. ఈ ప్రాజెక్టుకు సంబంధించిన ఆక్యుపెన్సీ సర్టిఫికెట్ దరఖాస్తును సైతం జీహెచ్‌ఎంసీ తాత్కాలికంగా నిలిపివేసింది. ఆక్యుపెన్సీ సర్టిఫికెట్ లేని పక్షంలో భవనాన్ని వినియోగించడం చట్టవిరుద్ధం కావడమే కాకుండా, విద్యుత్, మంచినీటి సరఫరా వంటి కనీస వసతులు లభించవు. తాజా పరిణామాలతో సదరు ప్రాజెక్టులో ఫ్లాట్లు కొనుగోలు చేసిన వారు తీవ్ర ఆందోళన చెందుతున్నారు. జీహెచ్‌ఎంసీ నోటీసుపై ప్రదీప్ కన్‌స్ట్రక్షన్స్ ఇచ్చే వివరణ ఆధారంగా అధికారులు తదుపరి చర్యలు తీసుకోనున్నారు.

# అగ్రిగోల్డ్ బాధితులకు గుడ్ న్యూస్.. డబ్బు చెల్లింపునకు ప్రభుత్వం రూట్ మ్యాప్ రెడీ

అగ్రిగోల్డ్ బాధితులకు ఆరు నెలల్లో న్యాయం చేస్తామని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం హామీ ఇచ్చింది. ప్రత్యేక కోర్టు ఏర్పాటుతో పాటు, గుర్తించిన ఆస్తుల వేలం ద్వారా రూ.3944 కోట్లు చెల్లించాలని లక్ష్యంగా పెట్టుకుంది. ఆస్తుల పరిరక్షణకు జియో ట్యాగింగ్, సీఐడీ వద్ద ఉన్న బాండ్ల స్వాధీనం, ప్రతి 15 రోజులకు సమీక్ష వంటి కీలక నిర్ణయాలు తీసుకున్నారు.దాదాపు పదేళ్లుగా న్యాయం కోసం ఎదురుచూస్తున్న అగ్రిగోల్డ్ బాధితులకు రాష్ట్ర ప్రభుత్వం కీలక హామీ ఇచ్చింది. అగ్రిగోల్డ్ వ్యవహారంలో న్యాయపరమైన చిక్కులను వేగంగా పరిష్కరించి, వచ్చే ఆరు నెలల్లో ఆస్తుల వేలం ద్వారా బాధితులకు డబ్బులు చెల్లించేలా కార్యాచరణ చేపడుతున్నట్లు మంత్రివర్గ ఉపసంఘం ప్రకటించింది. సమస్య పరిష్కారానికి ప్రత్యేక కోర్టు ఏర్పాటు దిశగా చర్యలు తీసుకోవడంతో పాటు, ప్రతి 15 రోజులకోసారి మంత్రుల కమిటీ సమావేశమై పురోగతిని సమీక్షించాలని నిర్ణయించిందిఆరు నెలల్లో సంపూర్ణ న్యాయమే లక్ష్యం సచివాలయంలో హోంమంత్రి వంగలపూడి అనిత అధ్యక్షతన మంత్రివర్గ ఉపసంఘం తొలి సమావేశం జరిగింది. ఆహార, పౌర సరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్, రెవెన్యూ మంత్రి అనగాని సత్యప్రసాద్, వర్చువల్‌గా ఆరోగ్య శాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ పాల్గొన్నారు. అగ్రిగోల్డ్ కేసుల ప్రస్తుత పరిస్థితి, ఆస్తుల గుర్తింపు, వేలం ప్రక్రియ, డిపాజిటర్ల క్లెయిమ్‌లు, న్యాయపరమైన అంశాలపై అధికారులు పవర్‌పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా మంత్రులకు వివరించారు. సమావేశం అనంతరం మంత్రి నాదెండ్ల మనోహర్ మాట్లాడుతూ, ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీని అమలు చేస్తామని, ప్రతి బాధితుడికి న్యాయం జరిగేలా ప్రభుత్వం పనిచేస్తోందని తెలిపారు.

## ప్రత్యేక కోర్టుతో వేగంగా పరిష్కారం

అగ్రిగోల్డ్ కేసుల పరిష్కారాన్ని వేగవంతం చేసేందుకు ప్రత్యేక కోర్టు ఏర్పాటు దిశగా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ చొరవ తీసుకున్నారని మంత్రి వెల్లడించారు. కోర్టు ఆదేశాల మేరకు ఆస్తులను త్వరితగతిన వేలం వేసి, వచ్చిన మొత్తాన్ని డిపాజిటర్లకు చెల్లించేలా ప్రభుత్వం రోడ్‌మ్యాప్ సిద్ధం చేసిందన్నారు. న్యాయపరమైన ప్రతి అంశాన్ని నిర్ణీత గడువులో పూర్తి చేయడమే లక్ష్యంగా పనిచేస్తామని స్పష్టం చేశారు.

## జియో ట్యాగింగ్‌తో ఆస్తుల రక్షణ

అగ్రిగోల్డ్‌కు చెందిన ఆస్తుల పరిరక్షణపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి పెట్టింది. రాష్ట్రంతో పాటు ఇతర రాష్ట్రాల్లో ఉన్న భూములను జియో ట్యాగింగ్ చేసి, వాటి రికార్డులను డిజిటల్ రూపంలో భద్రపరచాలని నిర్ణయించింది. మొత్తం ఎనిమిది రాష్ట్రాల్లో 23,599 ఎకరాల భూములను గుర్తించినట్లు ప్రభుత్వం వెల్లడించింది. ఈ ఆస్తులన్నింటినీ కోర్టు అనుమతులతో వేలం వేసి బాధితులకు న్యాయం చేయాలని నిర్ణయించింది.

## రూ.3,944 కోట్ల చెల్లింపుల లక్ష్యం

ఆంధ్రప్రదేశ్‌లోనే అత్యధికంగా అగ్రిగోల్డ్ డిపాజిటర్లు ఉన్నారని ప్రభుత్వం తెలిపింది. రాష్ట్రంలో సుమారు 11.57 లక్షల మంది డిపాజిటర్లకు రూ.3,944 కోట్లు చెల్లించాల్సి ఉందని వెల్లడించింది. అలాగే సీఐడీ దర్యాప్తులో సుమారు రూ.2,000 కోట్ల విలువైన బాండ్లు ఏజెంట్ల వద్దనే ఉన్నట్లు గుర్తించామని, వాటిని 30 రోజుల్లో స్వాధీనం చేసుకునే చర్యలు ప్రారంభిస్తామని మంత్రి తెలిపారు.

## ప్రతి 15 రోజులకు సమీక్ష

అగ్రిగోల్డ్ సమస్యను నిర్ణీత గడువులో పరిష్కరించేందుకు ప్రతి 15 రోజులకోసారి మంత్రివర్గ ఉపసంఘం సమావేశం కానుంది. కేసుల పురోగతి, ఆస్తుల గుర్తింపు, వేలం ప్రక్రియ, డిపాజిటర్ల క్లెయిమ్‌లు, కోర్టు వ్యవహారాలపై నిరంతరం సమీక్షించి అవసరమైన నిర్ణయాలు తీసుకుంటామని ప్రభుత్వం వెల్లడించింది

# సింగరేణికి మరో 2 బొగ్గు బ్లాక్‌ల కేటాయింపు..

సింగరేణికి మరో రెండు కీలక బొగ్గు బ్లాక్‌లు దక్కనున్నాయి. ఒడిశాలోని నైనీ కోల్ బ్లాక్‌తో పాటు తాడిచెర్ల-2 కోల్ బ్లాక్‌ను కూడా సింగరేణికి కేటాయిస్తున్నట్లు కేంద్ర బొగ్గు శాఖ మంత్రి జి. కిషన్‌రెడ్డి ప్రకటించారు. ఈ నిర్ణయం సంస్థ భవిష్యత్తుకు పెద్ద ఊరటనిస్తుందని చెప్పారు. ఢిల్లీలో మంగళవారం మాట్లాడిన కిషన్ రెడ్డి సింగరేణికి కేంద్ర ప్రభుత్వం అన్ని విధాలా సహకరిస్తోందన్నారు. బొగ్గు ఉత్పత్తిని మరింత పెంచాల్సిన అవసరం ఉందని సూచించారు. ఒడిశాలోని నైనీ కోల్ బ్లాక్ సింగరేణికి దక్కేలా కేంద్రం చొరవ తీసుకుందని వెల్లడించారు. ఇతర రాష్ట్రాల్లో జరిగే బొగ్గు బ్లాక్‌ల వేలంలోనూ సింగరేణి పాల్గొనేలా తన వంతు కృషి చేస్తున్నట్లు తెలిపారు. నైనీ కోల్ బ్లాక్‌లో మరో 35 ఏళ్లకు సరిపడా బొగ్గు నిల్వలు ఉన్నాయని కిషన్‌రెడ్డి చెప్పారు. దీని వల్ల సింగరేణికి సుమారు రూ.75 వేల కోట్ల ఆదాయం వచ్చే అవకాశం ఉందని అంచనా వేశారు. తెలంగాణలో లక్షలాది కుటుంబాల జీవనాధారం సింగరేణి అని పేర్కొన్నారు. తాడిచెర్ల-2 కోల్ బ్లాక్‌ను కూడా సింగరేణికే కేటాయించాలని కేంద్రం నిర్ణయం తీసుకుందని వెల్లడించారు. ఈ బ్లాక్‌తో సంస్థ కార్యకలాపాలు మరింత బలోపేతం అవుతాయన్నారు. భవిష్యత్తులో ఉత్పత్తి పెరగడానికి ఇది దోహదపడుతుందని తెలిపారు.

# సింగరేణికి తాడిచర్ల-2 బొగ్గు బ్లాక్ కేటాయింపు..

సింగరేణికి తాడిచర్ల-2 బొగ్గు బ్లాక్‌ను కేంద్రం కేటాయించింది. ఈ నేపథ్యంలో కేంద్ర ప్రభుత్వానికి తెలంగాణ ప్రభుత్వం కృతజ్ఞతలు తెలిపింది. మంగళవారం హైదరాబాద్‌లో డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క మాట్లాడుతూ.. ప్రజా ప్రభుత్వం కృషి ఫలించిందని అన్నారు. మరో 40 ఏళ్ల పాటు మైనింగ్‌కు అవకాశం ఉందని పేర్కొన్నారు. 340 మిలియన్ టన్నుల బొగ్గు వెలికితీతకు అవకాశం కలిగిందని చెప్పారు. తాడిచర్ల-2లో 434.14 మిలియన్ టన్నుల బొగ్గు నిల్వలు ఉన్నాయని వివరించారు. ఏడాదికి 10 మిలియన్ టన్నుల ఉత్పత్తి లక్ష్యంగా నిర్దేశించుకున్నామని డిప్యూటీ సీఎం తెలిపారు. బ్లాక్‌లో జీ-9 గ్రేడ్ నాణ్యమైన బొగ్గు లభ్యమవుతుందని పేర్కొన్నారు. ఈ బొగ్గు బ్లాక్ ద్వారా 3 వేల మందికి ప్రత్యక్షంగా, పరోక్షంగా ఉద్యోగాలు వస్తాయని చెప్పారు. దీని ద్వారా భూపాలపల్లి ప్రాంత అభివృద్ధికి భారీ ఊతం లభించినట్లు అయిందని అన్నారు. దీంతో రైలు, రోడ్డు మౌలిక వసతుల అభివృద్ధికి దోహదం అవుతుందని విశ్వాసం వ్యక్తం చేశారు. విద్యుత్, పారిశ్రామిక రంగాలకు దీర్ఘకాలిక బొగ్గు భద్రత ఉంటుందని చెప్పారు. సింగరేణి 100 మిలియన్ టన్నుల ఉత్పత్తి లక్ష్యానికి ఇది బలంగా మారుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. ఇతర బొగ్గు బ్లాకులు కూడా సింగరేణికే ఇవ్వాలని ఈ సందర్భంగా కేంద్రానికి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం తరపున డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క విజ్ఞప్తి చేశారు.

# గురుకులాలు, హాస్టళ్లలో క్లీన్ అండ్ గ్రీన్‌కు ప్రాధాన్యం

జూలై 16 నుంచి కులవృత్తుల మేళా.. అన్ని కులాలకు సమాన అవకాశం కల్పిస్తామని స్పష్టం చేశారు. స్కిల్ డెవలప్‌మెంట్‌తో బీసీలకు మరిన్ని ఉపాధి అవకాశాలు కల్పించాలని అన్నారు. ఎకనామిక్ సపోర్ట్ స్కీమ్స్‌పై సమగ్ర అధ్యయనం చేయాలని అధికారులను కోరారు. ఐఐటీ, ఐఐఎం విద్యార్థులకు ల్యాప్‌టాప్‌ల పంపిణీపై ఈ సందర్భంగా అధికారుల నుంచి మంత్రి నివేదిక కోరారు. గురుకులాలు, హాస్టళ్లపై ఆకస్మిక తనిఖీలు నిర్వహించాలని అధికారులను మంత్రి పొన్నం ఆదేశించారు. కుట్టు మిషన్ పథకం అమలుకు సమగ్ర మార్గదర్శకాలు రూపొందించాలని సూచించారు. కాటమయ్య రక్షణ కవచాల కిట్ల పంపిణీ వెంటనే పూర్తి చేయాలని అధికారులకు సూచించారు.

# సీఎం రేవంత్‌రెడ్డికి మంత్రి కొండా సురేఖ లేఖ

మంత్రిగా తనకు సమాచారం ఇవ్వకుండా కడియం సమీక్ష చేశారని ఫిర్యాదు శాఖ మంత్రిగా అన్ని అధికారాలు మంత్రికే ఉంటాయన్న సురేఖ నిన్న బొగ్గులకుంటలోని దేవదాయశాఖ కమిషనర్ కార్యాలయంలో కడియం సమీక్ష కడియం శ్రీహరి సమీక్షించడం పరిపాలనా వ్యవస్థకు విరుద్ధమన్న మంత్రి సురేఖదేవాలయాలకు సమస్య ఉంటే మంత్రి, అధికారులకు వినతిపత్రం ఇవ్వాలన్న సురేఖ కడియం వ్యవహారంపై పార్టీ, ప్రభుత్వ స్థాయిలో విచారణ చేపట్టాలన్న సురేఖ ఈ అంశంపై కడియం శ్రీహరి వివరణ కోరాలని విజ్ఞప్తి చేసిన సురేఖ మంత్రి అధికారాలను గౌరవించేలా కడియం శ్రీహరికి సూచించాలన్న సురేఖ పార్టీ క్రమశిక్షణ కమిటీతో విచారణ జరిపి చర్యలు తీసుకోవాలన్న సురేఖ

# కొమ్మిడి నర్సింహారెడ్డి మృతి పట్ల కేసీఆర్ విచారం

తొలిదశ తెలంగాణ ఉద్యమకారుడు, భువనగిరి మాజీ ఎమ్మెల్యే కొమ్మిడి నర్సింహారెడ్డి మరణం పట్ల బీఆర్ఎస్ అధినేత, మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ సంతాపం ప్రకటించారు. రాజకీయాల్లో అత్యంత నిరాడంబరతకు, నీతి, నిజాయతీకి నిదర్శనంగా నిలిచిన ఒక గొప్ప ప్రజల మనిషిని మనం కోల్పోయామని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ప్రజా సేవలో నర్సింహారెడ్డి చేసిన అపారమైన కృషిని ఈ సందర్భంగా కేసీఆర్ ప్రత్యేకంగా స్మరించుకున్నారు. భూదానోద్యమ సమయంలో తన సొంత వందలాది ఎకరాల భూములను పేదలకు పంచిపెట్టి నర్సింహారెడ్డి ఆదర్శంగా నిలిచారని కేసీఆర్ కొనియాడారు.

# చరిత్ర సృష్టించిన మోదీ.. ఇండోనేషియా పార్లమెంట్‌లో ప్రసంగించిన తొలి భారత ప్రధాని

భారత ప్రధానమంత్రి నరేంద్ర మోదీ తన ఇండోనేషియా పర్యటనలో చారిత్రక ఘట్టాన్ని ఆవిష్కరించారు. జకార్తాలో మంగళవారం ఇండోనేషియా పార్లమెంట్ ఉభయ సభలను ఉద్దేశించి ప్రసంగించిన తొలి భారత ప్రధానిగా ఆయన సరికొత్త రికార్డు సృష్టించారు. ఇరు దేశాల మధ్య ఉన్న నాగరికత, చారిత్రక వారసత్వ సంబంధాలను గుర్తుచేస్తూ, ప్రాంతీయ స్థిరత్వం కోసం ఉమ్మడిగా కృషి చేయాల్సిన ఆవశ్యకతను ఆయన తన ప్రసంగంలో నొక్కిచెప్పారు. భారత్, ఇండోనేషియాలను సముద్రాలు వేరుచేయడం లేదని, చరిత్ర, సంస్కృతి, ప్రజాస్వామ్య విలువలనే వారధులు రెండు దేశాలను అనుసంధానం చేస్తున్నాయని మోదీ పేర్కొన్నారు. రామాయణ, మహాభారత కాలం నుంచి ఇరు దేశాల మధ్య దృఢమైన సాంస్కృతిక బంధం ఉందని ఆయన గుర్తుచేశారు. ఈ సందర్భంగా తమకు ఘన స్వాగతం పలికిన ఇండోనేషియా అధ్యక్షుడు ప్రబోవో సుబియాంటోకు, పార్లమెంట్‌లో ప్రసంగించే అరుదైన అవకాశం కల్పించిన స్పీకర్‌కు ప్రధాని కృతజ్ఞతలు తెలిపారు. ఈ పర్యటనలో భాగంగా ఇండోనేషియా ఎన్నికల వ్యవస్థ ఆధునికీకరణకు భారత్ పూర్తి సహకారం అందిస్తుందని ప్రధాని హామీ ఇచ్చారు. ఎలక్ట్రానిక్ ఓటింగ్ యంత్రాల (ఈవీఎం) అభివృద్ధిలో తోడ్పాటునందిస్తామని, అదేవిధంగా ఇండోనేషియాలో ఐఐఎం బెంగళూరు క్యాంపస్‌ను ఏర్పాటు చేయనున్నట్లు ఆయన ప్రకటించారు.భారత ప్రభుత్వ పథకాలను తమ దేశంలోనూ అమలు చేస్తామని గతంలో ఇండోనేషియా అధ్యక్షుడు చేసిన వ్యాఖ్యలను ప్రస్తావిస్తూ, "మిత్రుల మధ్య కాపీరైట్లు ఉండవు" అని మోదీ చమత్కరించడంతో సభలో నవ్వులు విరిశాయి. ఇరు దేశాల మధ్య నెలకొన్న సుహృద్భావ వాతావరణానికి ఈ వ్యాఖ్య అద్దం పట్టింది. ఇండో-పసిఫిక్ ప్రాంతంలో శాంతి, స్థిరత్వం, శ్రేయస్సు కోసం రెండు దేశాల మధ్య సహకారం అత్యంత కీలకమని ప్రధాని ఉద్ఘాటించారు. జూలై 6 నుంచి 11 వరకు ఇండోనేషియా, ఆస్ట్రేలియా, న్యూజిలాండ్ దేశాల్లో ప్రధాని మోదీ పర్యటిస్తున్నారు.

# మునగాల పోలీస్ స్టేషన్ ను ఆకస్మిక తనిఖీ చేసిన సూర్యాపేట జిల్లా ఎస్పి నరసింహా ఐపిఎస్

మునగాల - ప్రతినిధి, జూలై 7, తెలంగాణ పత్రిక

సూర్యాపేట జిల్లా ఎస్పీ నర్సింహా ఐపీఎస్ మంగళవారం ఉదయం మునగాల పోలీస్ స్టేషన్ ను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ప్రజలకు అందుబాటులో పోలీస్, బాధితులకు బరోసా గా ఉండాలన్నారు. జాతీయ రహదారిపై రాత్రింబవళ్ళు పోలీస్ పెట్రోలింగ్ నిర్వహణ, రహదారి భద్రత కు, రోడ్డు ప్రమాదాల నివారణకు ప్రత్యేక చర్యలు, విధులు నిర్వహణ, పోలీసు సేవల పట్ల పోలీసు సిబ్బందికి దిశానిర్దేశం చేశారు. ఈ తనిఖీ లో భాగంగా పోలీస్ స్టేషన్ నందు నిర్వహిస్తున్న రిసెప్షన్ సెంటర్ ను తనిఖీ చేసి ఫిర్యాదుల నిర్వహణ, ఫిర్యాదులపై పోలీసు సేవలు, బాధితులతో పోలీసు వ్యవహరించి తీరు, రికార్డ్ నమోదు మొదలగు అంశాలను పరిశీలించారు. పోలీస్ స్టేషన్ కు వచ్చే ప్రతి బాధితునికి భరోసా కల్పించే విధంగా రిసెప్షన్ సెంటర్ సిబ్బంది పనిచేయాలని ఆదేశించారు.




అనంతరం పోలీస్ స్టేషన్ పరిసరాలు, వివిధ కేసుల్లో స్వాధీనం చేసుకున్న వాహనాలను పరిశీలించారు. స్టేషన్ రికార్డ్స్, కేసుల స్థితిగతులు, సాంకేతికత సద్వినియోగం, సీసీ కెమెరాలు నిర్వహణ, సమస్యాత్మక వ్యక్తుల రికార్డుల నిర్వహణ ను క్షుణ్ణంగా తనిఖీ చేసి సిబ్బందికి సలహాలు సూచనలు అందించారు. సిబ్బంది పనితీరు, సేవల్లో సామర్థ్యం అంశాలను తనిఖీ చేశారు. జాతీయ రహదారి వెంట నిరంతరం గస్తీ నిర్వహిస్తూ రోడ్డు ప్రమాదాల నిర్మూలనకు పోలీసు సిబ్బంది నిరంతరం కృషి చేయాలని సూచించారు. పోలీసు సేవలో పనితీరును ప్రతి సిబ్బంది మెరుగుపరుచుకుని ఆధునిక పోలీస్ అనుసరిస్తూ ప్రజలకు సేవలు అందించాలని సూచించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ ప్రజలకు పోలీస్ శాఖ ఎల్లప్పుడు అందుబాటులో ఉంటుందని, ఫిర్యాదులపై వేగంగా స్పందిస్తూ బాధితులకు భరోసా కల్పిస్తున్నామని అన్నారు. జాతీయ రహదారిపై రాత్రింబవళ్లు పోలీస్ శాఖ పెట్రోలింగ్ నిర్వహిస్తుందని రోడ్డు ప్రమాదాల నివారణ కోసం ప్రత్యేక చర్యలు తీసుకోవడం జరిగిందని తెలిపారు. చట్టాన్ని ఉల్లంఘించే వ్యక్తులపై కఠినంగా వ్యవహరిస్తామని చట్ట ఉల్లంఘన చర్యలకు పాల్పడితే క్రిమినల్ కేసులు నమోదు చేసి జైలుకు పంపడం జరుగుతుందని హెచ్చరించారు. అక్రమ రవాణా అసాంఘిక కార్యకలాపాలపై పోలీస్ శాఖ పూర్తిస్థాయి నిగా వచ్చిందని వీటికి పాల్పడే వారిని ఉపేక్షించమని అన్నారు. కార్యక్రమంలో మునగాల సర్కిల్ ఇన్స్పెక్టర్ రామకృష్ణా రెడ్డి, ఏ ఎస్ఐ రత్నం, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

## గంభీరావుపేటలో ఘనంగా ఎమ్మార్పీఎస్ 32వ ఆవిర్భావ దినోత్సవం






-ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో
-మందకృష్ణ మాదిగ జన్మదిన వేడుకలు

గంభీరావుపేట తెలంగాణ పత్రిక జులై 7

రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండల కేంద్రంలో ఎమ్మార్పిఎస్ 32 వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు పద్మ శ్రీ మంద కృష్ణ మాదిగ 61వ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు అంబేద్కర్ సంఘాల జిల్లా ఉపాధ్యక్షులు ఇరిగి భాను జెండా ఆవిష్కరణ చేశారు ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ మంద కృష్ణ మాదిగ 30 సంవత్సరాలు ఎన్నో వొడిదోడు గులను ఆదిగమించి రాజకీయ ప్రాలోబాలకు తలోగ్గా క తన జాతి లక్ష్యం కోసం ప్రాణ త్యాగానికి సైతం లెక్క చేయకుండా వర్గీకరణ సాధించిన అభినవ అంబెడ్కర్ మంద కృష్ణ మాదిగ అన్నారు వర్గీకరణ పోరాటంతో పాటు సమాజంలో జరుగుతున్న ప్రతి సమస్య పై తన మద్దత్తు తెలుపుతూ సబ్బండా వర్గాలకు జనాభా ప్రకారం అన్ని రంగాలలో హక్కులు లభించాలని చెప్పిన ఏకైక ఉద్యమ నాయకుడు, ఆరోగ్య శ్రీ రూపకర్త,ప్రతేక తెలంగాణ ఉద్యమానికి రెండు తెలుగు రాష్ట్ర లలో బేషరతుగా బహిరంగగా మద్దత్తు తెలుపడం,వికలాంగులకు భరోసా విహెచ్ పిఎస్ స్థాపించి పెన్షన్ మంజూరు బిసి ల హక్కుల పోరాటానికి మద్దత్తు ఎస్ సి ఎస్ టి చట్టానికి మరింత పటిష్టం తేవడం, దళిత క్రిస్టియన్ లకు బిసి సి గా మార్చే కుట్రలకు భరోసాగా నిలువడం జరిగిందని మాదిగ మాదిగ ఉప కులాల ప్రజలు వర్గీకరణ ఫలాలు అందుకోవాలంటే మీ పిల్లలను తప్పకుండ ఉన్నత చదువులు చదువుపించి ఉద్యోగాలు సాధించినప్పుడే అయన సాధించిన వర్గీకరణ సార్ధకం అవుతుందని తెలిపారు ఈకార్యక్రమం లో ఎమ్మార్పిఎస్ సీనియర్ నాయకులు అంబెద్కర్ సంఘాల మండల అధ్యక్షులు ఎర్రోళ్ల శంకర్, ఎమ్మార్పిఎస్ మాజీ మండల ప్రధాన కార్యదర్శి శనిగరపు నరేష్ వర్మ,ఇరిగి సందీప్,సీనియర్ నాయకులు ఎర్రోళ్ల భీమ్ రావ్, ఇరిగి పర్శరాములు, రాఘవపురం వెంకటేష్,ఎర్రోళ్ల శ్రీహరి,శనిగరపు చంద్రం, ఇరిగి బాబు, కొంకటి కిషన్,బోధనాకరి మహేష్, దమ్మన్నపేట గ్రామశాఖ అధ్యక్షులు గుండెల్లి బాలరాజు, అవునూరి దేవయ్య, మంగళి బాలరాజ్, మంగళి సాయిలు, మంగళి చిన్న బాలరాజ్ తదితరులు పాల్గొన్నారు

# ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిల విడుదలకు బీఆర్‌ఎస్వీ వినూత్న నిరసన

-పాత బస్టాండ్ వద్ద బూట్ పాలిష్ చేస్తూ ఆందోళన
-విద్యార్థుల భవిష్యత్తుతో చెలగాటం ఆడొద్దని కంచర్ల రవి గౌడ్ హెచ్చరిక్న

సిరిసిల్ల జిల్లా ప్రతినిధి, జూలై 07, తెలంగాణ పత్రిక




విద్యార్థుల ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలను తక్షణమే విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ మంగళవారం బీఆర్ఎస్వీ ఆధ్వర్యంలో పాత బస్టాండ్ వద్ద బూట్ పాలిష్ చేస్తూ వినూత్న నిరసన చేపట్టారు. ఈ సందర్భంగా ప్రభుత్వం విద్యార్థుల సమస్యలను నిర్లక్ష్యం చేస్తోందని ఆరోపిస్తూ నిరసనకారులు నినాదాలు చేశారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్వీ రాష్ట్ర నాయకులు కంచర్ల రవి గౌడ్ మాట్లాడుతూ, ఎన్నికల సమయంలో పెండింగ్ ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలన్నింటినీ చెల్లిస్తామని కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీని అధికారంలోకి వచ్చిన తర్వాత పూర్తిగా విస్మరించిందని విమర్శించారు. ప్రభుత్వం ఏర్పడి 28 నెలలు గడిచినా విద్యార్థులకు రావాల్సిన ఫీజు రీయింబర్స్‌మెంట్ నిధులను విడుదల చేయకపోవడం అత్యంత బాధాకరమని అన్నారు.ఫీజులు చెల్లించలేక పేద, మధ్యతరగతి కుటుంబాలకు చెందిన విద్యార్థు లు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, విద్యాభ్యా సాన్ని కొనసాగించేందుకు పలువురు పార్ట్‌టైమ్ ఉద్యోగాలు చేయాల్సిన పరిస్థితి ఏర్పడిందని తెలిపారు. ప్రభుత్వ నిర్లక్ష్యం కారణంగా వేలాది మంది విద్యార్థుల భవిష్యత్తు అంధకారంలోకి నెట్టబడుతోందని ఆందోళన వ్యక్తం చేశారు.వెంటనే ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలను విడుదల చేసి విద్యార్థులను ఆదుకోవాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. లేనిప క్షంలో రాష్ట్రవ్యాప్తంగా ఉద్యమాలను మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు. విద్యార్థుల జీవితాలతో ప్రభుత్వం చెలగాటం ఆడితే సహించబోమని, విద్యా ర్థులను ఏకం చేసి పెద్దఎత్తున ఆందోళనలు నిర్వహి స్తామని కంచర్ల రవి గౌడ్ స్పష్టం చేశారు.ఈ నిరసన కార్యక్రమంలో మచ్చే శ్రీనివాస్, సదుల శేఖర్, బాల్యాల ప్రవీణ్, బక్కని వేణు యాదవ్, దడికె రాజు, రాజేష్, అదిల్, యశ్వంత్, ఎండి అమన్, వంశీ, లోకేష్, ఎండి జుమీర్ తదితరులు పాల్గొన్నారు.

## తల్లాడలో మందకృష్ణ మాదిగ జన్మదిన వేడుకలు

ఖమ్మం జిల్లా ప్రతినిధి: జులై 8 తెలంగాణ పత్రిక




తల్లాడ పట్టణంలో ఎమ్మార్పీఎస్ జాతీయ అధ్యక్షులు పద్మశ్రీ మందకృష్ణ మాదిగ 62వ జన్మదిన వేడుకలను ఎమ్మార్పీఎస్ నాయకులు మంగళవారం ఘనంగా నిర్వహించారు. స్థానిక ఎంపీడీవో కార్యాలయానికి ఎదురుగా రింగ్ రోడ్డు సెంటర్లో కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా జాతీయ కోర్ కమిటీ సభ్యులు ఏపూరి వెంకటేశ్వరావు మాట్లాడుతూ, ఏ బి సి డి వర్గీకరణ సాధకుడు పద్మశ్రీ మందకృష్ణ మాదిగ 62వ పుట్టినరోజు సందర్భంగా తల్లాడలో కేక్ కట్ చేసి శ్రేణులు సంబరాలు చేయడం ఆనందంగా ఉందన్నారు. మాదిగ జాతి కోసం కృష్ణ మాదిగ చేసిన త్యాగం మరువలేనిది అన్నారు జాతి ఉన్నంతవరకు గుర్తుపెట్టుకుంటుందని తెలిపారు. కేంద్ర ప్రభుత్వం కృష్ణ మాదిగ ఉద్యమ త్యాగాలను గుర్తించి పద్మశ్రీ అవార్డు పురస్కారాన్ని అందించటం, ఆనందదాయకమన్నారు. రాబోవుకాలంలో మరెన్నో ఉన్నత పదవులు అధిరోహించి జాతి ఉన్నతకి తోడ్పడాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు ఎక్కిరాల నాగేశ్వరావు, మండల ఇన్చార్జి కోట బలరాం, సంఘం నాయకులు నాగరాజు, మాగంటి వెంకటేశ్వరరావు, ఆదూరి రవి, సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ రాష్ట్ర మున్నూరు కాపు కార్యవర్గ సమావేశం

-హాజరైన రాష్ట్ర అధ్యక్షులు పుట్ట పురుషోత్తం్న



సిరిసిల్ల జిల్లా ప్రతినిధి, జూలై 07, తెలంగాణ పత్రిక

తెలంగాణ రాష్ట్ర మున్నూరు కాపు కార్యవర్గ సమావేశం తొలి వార్షికోత్సవం రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ లోని మహాలింగేశ్వర గార్డెన్లో రాష్ట్ర అధ్యక్షులు పురుషోత్తం, ప్రధాన కార్యదర్శి పెద్ది పెంటయ్య, రాజన్న సిరిసిల్ల ఉపాధ్యక్షులు గడ్డం నరసయ్య, అధ్యక్షతన ఘనంగా నిర్వహించబడింది. ఈ సందర్భంగా రాష్ట్రవ్యాప్తంగా వివిధ జిల్లాలఅధ్యక్షులు,ఉపాధ్యక్షులు,ప్రధానకార్యదర్శులు, మున్నూరు జిల్లా అధ్యక్షులు బొప్ప దేవయ్య , జిల్లా కార్యనిర్వహణ కార్యదర్శి, వరాల దేవయ్య, కూర సురేష్, మీసం రాజయ్య,కాపు సంఘం నాయకులు, కార్యవర్గ సభ్యులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు. సమావేశంలో సంఘం బలోపేతం, సామాజిక అభివృద్ధి, విద్య, ఉపాధి అవకాశాలు, యువత ప్రోత్సాహం, ప్రభుత్వ సంక్షేమ పథకాల అమలుపై విస్తృతంగా చర్చించారు. సమాజ ఐక్యతను మరింత బలోపేతం చేస్తూ భవిష్యత్ కార్యాచరణపై నాయకులు తమ అభిప్రాయాలను వెల్లడించారు. ఈ సందర్భంగా గత ఏడాది కాలంలో సంఘం చేపట్టిన కార్యక్రమాలను సమీక్షించి, సమాజ అభ్యున్నతికి మరింత కృషి చేయాలని తీర్మానించారు. అనంతరం వార్షికోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు.

## రహదారికి అనుకుని ప్రమాదకరంగా,ఉన్న వ్యవసాయ బావి పూడ్చివేయాలి

-వ్యవసాయ బావి రైతుకు నష్టపరిహారం అందించాల్ని



సిరిసిల్ల జిల్లా ప్రతినిధి, జూలై 07, తెలంగాణ పత్రిక



రాజన్న సిరిసిల్ల జిల్లా బోయిన్పల్లి మండలం వరదవెల్లి గ్రామపం చాయతీ శివారు, జగ్గారావు పల్లి పెద్దమ్మ గుడి నుంచి, రాజన్నపేటకు గ్రామానికి,వెళ్లే రోడ్డు నిర్మాణంలో భాగంగా,రహదారిపక్కన రోడ్డుకు ఆనుకొని ఉన్న వ్యవసాయ బావిని పూడ్చి వెయ్యాలి. నష్టపోతున్నవ్యవసాయ భూమి రైతుకు సంబంధించిన బావి యజమానికి (రైతు కు)ప్రభుత్వ పరంగా నష్టపరిహారం అందించాలని సిపిఎం పార్టీ పక్షాన డిమాండ్ చేయడం జరుగుతుంది.. రోడ్డు నిర్మాణంలో భాగంగా చేపట్టిన కాంట్రాక్టర్ ఎవరైతే ఉన్నారో రోడ్డు నాణ్యత ప్రమాణాలు పాటించి రోడ్డు నాణ్యత లోపించకుండా నిర్మాణాలు చేపట్టాలని సిపిఎం పార్టీ పక్షాన డిమాండ్ చేయడం జరుగుతుంది.

# మాల్యాల ఆల్ఫోర్స్ పాఠశాలలో ఘనంగా బోనాల వేడుకలు

## చైర్మన్ డాక్టర్ వి. నరేందర్ రెడ్డి జన్మదిన ప్రీ వేడుకలు నిర్వహణ





సిరిసిల్ల జిల్లా ప్రతినిధి, జూలై 07, తెలంగాణ పత్రిక

మాల్యాల ఆల్ఫోర్స్ పాఠశాలలో తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా నిలిచే బోనాల పండుగను అత్యంత వైభవంగా నిర్వహించారు. ఇదే సందర్భంగా ఆల్ఫోర్స్ గ్రూప్ ఆఫ్ స్కూల్స్ చైర్మన్ డాక్టర్ వి. నరేందర్ రెడ్డి జన్మదిన ప్రీ వేడుకలను కూడా ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన డాక్టర్ వి. నరేందర్ రెడ్డి విద్యార్థులు సమర్పించిన బోనాన్ని భక్తిశ్రద్ధలతో స్వీకరించారు. అనంతరం విద్యార్థులు సంప్రదాయ బోనం నృత్యాలతో పాటు పోతురాజు వేషధారణలో ఆకట్టుకునే ప్రదర్శనలు ఇచ్చి అందరి ప్రశంసలు అందుకున్నారు. పాఠశాల ప్రాంగణం పండుగ వాతావరణంతో కళకళలాడగా, తెలంగాణ జానపద సంస్కృతి ప్రతిబింబించేలా వేడుకలు నిర్వహించారు. డాక్టర్ వి. నరేందర్ రెడ్డి జన్మదినాన్ని పురస్కరించుకుని విద్యార్థులతో కలిసి కేక్ కట్ చేసి, వారికి శుభాకాంక్షలు తెలియజేస్తూ ఆనంద క్షణాలను పంచుకున్నారు. చిన్నారులతో మమేకమై వారి అభినందనలు స్వీకరించడం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. ఈ సందర్భంగా డాక్టర్ నరేందర్ రెడ్డి మాట్లాడుతూ, బోనాల పండుగ తెలంగాణ ఆధ్యాత్మికత, సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీక అని అన్నారు. ఇటువంటి పండుగల ద్వారా విద్యార్థులకు మన సంస్కృతి, ఆచారాలపై అవగాహన కల్పించడం ఎంతో అవసరమని పేర్కొన్నారు. అమ్మవారి ఆశీస్సులు విద్యార్థులందరిపై ఎల్లప్పుడూ ఉండాలని, వారు విద్యలోనూ, జీవితంలోనూ ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్‌లు, ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు, సిబ్బంది మరియు పెద్ద సంఖ్యలో విద్యార్థులు పాల్గొని వేడుకలను విజయవంతం చేశారు.

# ప్రతి విద్యార్థికి నాణ్యమైన విద్య







-ప్రతి అర్హుడికి ఓటు హక్కు కల్పించాలి

-జిల్లా కలెక్టర్ అంకిత్.

భద్రాద్రి కొత్తగూడెం తెలంగాణ పత్రిక జూలై 7

జిల్లా కలెక్టర్ అంకిత్ మంగళవారం సుజాతనగర్ మండలంలో పర్యటించి ప్రభుత్వ పాఠశాల పనితీరుతో పాటు ప్రత్యేక సమగ్ర ఓటర్ల జాబితా సవరణ (ఎస్ఐఆర్) ప్రక్రియను ఆకస్మికంగా పరిశీలించారు. ముందుగా సుజాతనగర్ మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలను ఆకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్ అంకిత్, విద్యార్థుల హాజరు, బోధన తీరు, మధ్యాహ్న భోజన పథకం అమలు, భోజనం నాణ్యత, పరిశుభ్రత, వంటశాల నిర్వహణను పరిశీలించారు. విద్యార్థులకు అందిస్తున్న మధ్యాహ్న భోజనాన్ని తనిఖీ చేసి, నాణ్యమైన, పోషకాహారం అందించేలా చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. విద్యార్థుల హాజరు శాతాన్ని అడిగి తెలుసుకుని, ప్రతి విద్యార్థికి నాణ్యమైన విద్యతో పాటు పోషకాహారం అందేలా ఉపాధ్యాయులు, సంబంధిత అధికారులు ప్రత్యేక శ్రద్ధ వహించాలని సూచించారు. ప్రభుత్వ పాఠశాలల్లో విద్యా ప్రమాణాల మెరుగుదల, పరిశుభ్రత, మౌలిక సదుపాయాల నిర్వహణపై నిరంతర పర్యవేక్షణ కొనసాగించాలని ఆదేశించారు. అనంతరం సుజాతనగర్ మండలం రాఘవాపురం గ్రామంలోని పలు వార్డుల్లో ఇంటింటా చేపడుతున్న ప్రత్యేక సమగ్ర ఓటర్ల జాబితా సవరణ (ఎస్ఐఆర్) ప్రక్రియను జిల్లా కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఓటర్లకు ఎన్యూమరేషన్ ఫారాల పంపిణీ, వివరాల నమోదు, అవగాహన కల్పన తదితర అంశాలను క్షేత్రస్థాయిలో పరిశీలించి బూత్ లెవల్ అధికారులు (బీఎల్‌వోలు)తో మాట్లాడారు. గ్రామంలో ఇప్పటివరకు పంపిణీ చేసిన ఎన్యూమరేషన్ ఫారాల వివరాలు, విధులు నిర్వహిస్తున్న బీఎల్‌వోల సంఖ్య, క్షేత్రస్థాయిలో ఎదురవుతున్న సమస్యలపై కలెక్టర్ ఆరా తీశారు. అధికారులు స్పందిస్తూ గ్రామంలో ఇప్పటివరకు 1,400 ఎన్యూమరేషన్ ఫారాలను పంపిణీ చేసినట్లు వివరించారు. బీఎల్‌వోలు ఇంటింటికీ వెళ్లి ఫారాల పంపిణీతో పాటు ఓటర్లకు ఎస్ఐఆర్ ప్రక్రియపై అవగాహన కల్పిస్తూ నిర్ణీత గడువులోగా ఫారాల సేకరణ చేపడుతున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రత్యేక సమగ్ర ఓటర్ల జాబితా సవరణ ప్రక్రియను భారత ఎన్నికల సంఘం మార్గదర్శకాల మేరకు పూర్తి పారదర్శకంగా, పకడ్బందీగా నిర్వహించాలని అధికారులను ఆదేశించారు. ప్రతి ఇంటిని బీఎల్‌వోలు తప్పనిసరిగా సందర్శించి అర్హులైన ప్రతి ఓటరికి ఎన్యూమరేషన్ ఫారాలను అందజేయాలని, ఓటర్ల సందేహాలను నివృత్తి చేస్తూ పూర్తి అవగాహన కల్పించాలని సూచించారు. ఓటరు జాబితా సవరణ ప్రక్రియలో ఎలాంటి పొరపాట్లకు తావులేకుండా నిబంధనల మేరకు విధులు నిర్వహించాలని ఆదేశించారు. ఓటర్ల నుంచి ఎన్యూమరేషన్ ఫారాలను నిర్ణీత గడువులోగా స్వీకరించి, అందులోని వివరాలను క్షుణ్ణంగా పరిశీలించాలని అన్నారు . అర్హులైన ప్రతి ఓటరు పేరు ఓటరు జాబితాలో నమోదయ్యేలా ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని సూచించారు. క్షేత్రస్థాయిలో ఎదురవుతున్న సమస్యలను వెంటనే ఉన్నతాధికారుల దృష్టికి తీసుకువచ్చి సత్వర పరిష్కారం చూపాలని, ఎలాంటి ఇబ్బందులు లేకుండా ప్రత్యేక సమగ్ర ఓటర్ల జాబితా సవరణ ప్రక్రియను విజయవంతంగా పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. ప్రజాస్వామ్య వ్యవస్థను మరింత బలోపేతం చేసే ఈ కీలక కార్యక్రమానికి ప్రజలు పూర్తి సహకారం అందించాలని జిల్లా కలెక్టర్ కోరారు. అధికారులు, బీఎల్‌వోలు పూర్తి బాధ్యతతో విధులు నిర్వహించి ఓటర్ల జాబితా సవరణను నిష్పక్షపాతంగా, పారదర్శకంగా పూర్తి చేయాలని సూచించారు. ఈ పర్యటనలో తహసీల్దార్ కృష్ణప్రసాద్, సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## మహిళా పోలీసుల ఆరోగ్యమే విధి నిర్వహణకు,కుటుంబ సంక్షేమానికి బలమైన పునాది

-జగిత్యాల జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ ఐపీఎస్.

జగిత్యాల పట్టణం (తెలంగాణ పత్రిక) జూలై 7

జిల్లాలో విధులు నిర్వహిస్తున్న పోలీసు సిబ్బంది, అధికారుల ఆరోగ్య పరిరక్షణకు జిల్లా పోలీసు శాఖ అత్యంత ప్రాధాన్యత ఇస్తోందని జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ తెలిపారు. ముఖ్యంగా మహిళా పోలీసు అధికారులు ఆరోగ్యంగా ఉన్నప్పుడే కుటుంబానికి, సమాజానికి, పోలీసు శాఖకు మరింత సమర్థవంతంగా సేవలందించగలరన్నారు. జిల్లాలో విధులు నిర్వహిస్తున్న మహిళా పోలీసు అధికారులకు సర్వైకల్ క్యాన్సర్‌పై అవగాహన కల్పించి, వ్యాధి నివారణ లక్ష్యంగా జగిత్యాల పట్టణంలోని ఐఎంఏ హాల్‌లో సర్వైకల్ క్యాన్సర్ వ్యాక్సినేషన్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా మహిళా పోలీసు అధికారులు, సిబ్బందిని ఉద్దేశించి ఎస్పీ మాట్లాడుతూ పోలీసు విధులు అత్యంత బాధ్యతా యుతమైనవని, మహిళా పోలీసు సిబ్బంది కుటుంబ బాధ్యతలతో పాటు విధి నిర్వహణలోనూ విశేష సేవలందిస్తున్నారని అన్నారు. అలాంటి మహిళా సిబ్బంది ఆరోగ్యంగా ఉంటేనే ప్రజలకు మరింత సమర్థవంతమైన సేవలు అందించగలరన్నారు. మహిళా పోలీసు సిబ్బంది సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకుని ఈ అవగాహన,వ్యాక్సినేషన్ కార్యక్రమాన్ని చేపట్టినట్లు తెలిపారు. సర్వైకల్ క్యాన్సర్ ప్రపంచవ్యాప్తంగా మహిళల్లో ఎక్కువగా కనిపించే క్యాన్సర్లలో ఒకటని, అయితే సరైన సమయంలో హెచ్ పి వి వ్యాక్సిన్ తీసుకోవడం, క్రమం తప్పకుండా వైద్య పరీక్షలు చేయించుకోవడం ద్వారా ఈ వ్యాధిని చాలావరకు నివారించవచ్చని తెలిపారు. మహిళలు ఆరోగ్యానికి సంబంధించిన ఎలాంటి సమస్యనైనా నిర్లక్ష్యం చేయకుండా వెంటనే వైద్యులను సంప్రదించాలని తెలిపారు. పోలీసు శాఖలో సిబ్బంది ఆరోగ్య పరిరక్షణకు ప్రాధాన్యత ఇస్తూ ఇలాంటి అవగాహన కార్యక్రమాలు, ఉచిత ఆరోగ్య శిబిరాలు నిరంతరం కొనసాగుతాయని తెలిపారు. ఈ సందర్భంగా వైద్య నిపుణులు సర్వైకల్ క్యాన్సర్ లక్షణాలు, వ్యాధి నివారణ మార్గాలు, హెచ్ పి వి వ్యాక్సిన్ ప్రాముఖ్యత, ఆరోగ్యకరమైన జీవనశైలి, క్రమం తప్పకుండా ఆరోగ్య పరీక్షలు చేయించుకోవాల్సిన అవసరంపై మహిళా పోలీసు సిబ్బందికి వివరించారు. అనంతరం అర్హులైన మహిళా పోలీసు సిబ్బందికి సర్వైకల్ క్యాన్సర్ వ్యాక్సిన్ అందజేశారు. ఈ కార్యక్రమంలో డీఎస్పీ పురుషోత్తం రెడ్డి, డా. పద్మిని, డా. జి. శ్రీలత, డా. మంగాదేవి, డా. అరుణ, డా. జయంతి, ఐఎంఏ అధ్యక్షులు డా. గుడూరి హేమంత్, కార్యదర్శి డా. ఆకుతోట శ్రీనివాస్ రెడ్డి, కోశాధికారి డా. కోటగిరి సుధీర్ కుమార్, టౌన్ ఇన్స్పెక్టర్ కరుణాకర్, ఎస్.ఐ లు గీత, సుప్రియ వైద్య సిబ్బంది, మహిళా పోలీసు అధికారులు, మహిళా కానిస్టేబుళ్లు పాల్గొన్నారు.




## మండలంలో ఫర్టిలైజర్స్ సీడ్స్ దుకాణాలు తనిఖీ



గంభీరావుపేట తెలంగాణ పత్రిక జూలై 7

రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండలంలో మంగళవారం రోజున మండల వ్యవసాయ అధికారి (ఎంఏఓ) సలావుద్దీన్ స్థానిక ఎస్.ఐ శ్రీకాంత్ తో కలిసి ఎరువులు విత్తనాలు పురుగు మందుల విక్రయ దుకాణాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు తనిఖీల సందర్భంగా ఎరువుల స్టాక్ రిజిస్టర్, విత్తనాల స్టాక్ రిజిస్టర్, పురుగుమందుల స్టాక్ రిజిస్టర్, విక్రయ రికార్డులు, లైసెన్సులు నిల్వలు బిల్లుల జారీ విధానాన్ని పరిశీలించారు. దుకాణాల్లో ఉన్న నిల్వలు రిజిస్టర్లలో నమోదైన వివరాలతో సరిపోల్చి పరిశీలించారు ఈ సందర్భంగా వ్యాపారులు ప్రభుత్వ నిబంధనలను తప్పనిసరిగా పాటించాలని, రైతులకు నిర్ణీత ధరలకే ఎరువులు విత్తనాలు, పురుగు మందులు విక్రయించాలని, ప్రతి విక్రయానికి బిల్లు ఇవ్వాలని సూచించారు. నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరించినట్లయితే ఎరువుల (నియంత్రణ) ఉత్తర్వులు, విత్తనాల చట్టం పురుగుమందుల చట్టం ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు రైతులు ఎరువులు, విత్తనాలు, పురుగుమందులు కొనుగోలు చేసే సమయంలో ఏవైనా అక్రమాలు గమనించినట్లయితే వెంటనే మండల వ్యవసాయ అధికారికి సమాచారం అందించాలని తెలిపారు.

## కొత్తపల్లిలో సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ

-కాంగ్రెస్ గ్రామ శాఖ అధ్యక్షులు మేడ భాస్కర్ ఆధ్వర్యంలో

గంభీరావుపేట తెలంగాణ పత్రిక జూలై 7



రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట్ మండలం కొత్తపల్లి గ్రామంలో సీఎంఆర్ ఒక్క లక్ష 76,000 చెక్కులను పంపిణీ చేశాను నాయకులు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం పేదల ప్రభుత్వం ప్రతి పేదవానికి అండగా ఉండే ప్రభుత్వం ప్రజా పాలన రేవంత్ రెడ్డి ప్రభుత్వం మన తెలంగాణ రాష్ట్రంలో చాలా సంక్షేమ పథకాలను అమలు చేస్తున్న ప్రభుత్వం సీఎంఆర్ఎఫ్ ఎల్ఓసి ద్వారా వైద్యం చేయించుకోవడానికి కూడా చెక్కులను అందిస్తున్న ఏకైక ప్రభుత్వం తెలంగాణ ప్రజలు ఎల్లవేళలా కాంగ్రెస్ పార్టీకి అండగా ఉండాలని కోరుతూ వచ్చే ఎన్నికల్లో కూడా కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలో ఉంటుందనీ ధీమా వ్యక్తం చేశారు ఈ కార్యక్రమంలో కొత్తపెల్లి కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు మేడ భాస్కర్ మార్కెట్ కమిటీ డైరెక్టర్ ఎండి ఆజాం మండల బీసీ సెల్ అధ్యక్షుడు గుర్రం రాజా గౌడ్ ఇందిరమ్మ కమిటీ మెంబర్స్ ఎలుక రాజు పెద్దూరు గణేష్ గౌడ్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కుకునూరు రాజనర్సు మేడ కుమార్ ఎండి హేదుల్ తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు దాటుతుండగా బైక్ ఢీకొని వ్యక్తి మృతి

రాజేంద్రనగర్ ప్రతినిధి, జూలై 07 ,తెలంగాణ పత్రిక.



రోడ్డు దాటుతుండగా బైక్ ఢీకొట్టడంతో వ్యక్తి కి తీవ్ర గాయాలై చికిత్స పొందుతూ మృతి చెందిన సంఘటన శంషాబాద్ రూరల్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం రంగారెడ్డి జిల్లా శంషాబాద్ మండలంలోని పెద్ద తుప్పర గ్రామానికి చెందిన డి శ్రీనివాస్ బంధువుల ఫంక్షన్ కి వెళ్లి అక్కడ భోజనం చేసుకొని వస్తుండగా 44వ జాతీయ రహదారిపై రోడ్డు దాటుతుండగా అదే సమయంలో తిమ్మాపూర్ నుండి మహేశ్వరం వైపు వెళ్తున్న బుల్లెట్ వాహనదారుడు వేగంతో శ్రీనివాస్ ను డి కొనడంతో తీవ్ర గాయాలయ్యాయి వెంటనే శంషాబాద్ లోని లిమ్స్ హాస్పిటల్ కి తరలించారు. మెరుగైన చికిత్స నిమిత్తం పట్టణంలోని గాంధీ ఆసుపత్రికి తరలించగా అక్కడ చికిత్స పొందుతూ మంగళవారం నాడు మృతి చెందినట్లు తెలిపారు. శ్రీనివాస్ మృతికి కారణమైన బుల్లెట్ నడిపిన వ్యక్తి వివరాలను పోలీసులు విచారించగా శంషాబాద్ మండలంలోని ముచ్చింతల గ్రామానికి చెందిన భానూరి విజయ్ గా గుర్తించారు. శ్రీనివాస్ మృతికి కారణమైన భానూరి విజయ్ పై కఠిన చర్యలు తీసుకోవాలని శ్రీనివాస్ కుటుంబ సభ్యులు పోలీసులకు ఫిర్యాదు చేయగా పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తును ప్రారంభించారు.

## జోడెద్దుల బండి జాడ ఏమైపాయ్

**-ఆధునిక యంత్రాల రాకతో కనుమరుగవుతున్న గ్రామీణ సంస్కృతి..!**



**జగిత్యాల,(తెలంగాణ పత్రిక ప్రతినిధి) జూలై 7:**
ఒకప్పుడు గ్రామీణ వ్యవసాయానికి వెన్నెముకగా నిలిచిన జోడెద్దుల బండ్లు నేడు జ్ఞాపకాలకే పరిమితమవుతున్నాయి. గతంలో రైతులు జోడెద్దుల బండ్లపై నాగళ్లు, విత్తనాలు, ఎరువుల బస్తాలు, పశువులకు మేత,పంట దిగుబడిని పొలాల నుంచి ఇళ్లకు తరలించేవారు. గ్రామీణ రవాణాలో ఎడ్లబండి కీలక పాత్ర పోషించేది. వ్యవసాయం మాత్రమే కాదు, పండుగలు, శుభకార్యాలు, గ్రామీణ జీవనశైలిలోనూ జోడెద్దుల బండి ఒక ప్రత్యేక గుర్తింపుగా ఉండేది. కాలక్రమేణా సాంకేతికత పెరగడం, ట్రాక్టర్లు, ట్రాలీలు, ఇతర ఆధునిక వ్యవసాయ యంత్రాల వినియోగం విస్తరించడంతో ఎడ్లబండ్ల వినియోగం గణనీయంగా తగ్గిపోయింది.పనులు వేగంగా పూర్తవుతుండటంతో రైతులు కూడా యంత్రాలవైపు మొగ్గు చూపుతున్నారు. దీంతో ఒకప్పుడు ప్రతి గ్రామంలో కనిపించే జోడెద్దుల బండ్లు ఇప్పుడు అరుదైన దృశ్యాలుగా మారాయి. వ్యవసాయంతో పాటు గ్రామీణ సంస్కృతికి ప్రతీకగా నిలిచిన జోడెద్దుల బండ్లను భావితరాలకు పరిచయం చేయాల్సిన అవసరం ఉందని పలువురు రైతులు,గ్రామ పెద్దలు అభిప్రాయపడుతున్నారు. సంప్రదాయ వ్యవసాయ పద్ధతులు,గ్రామీణ వారసత్వాన్ని సంరక్షించే దిశగా ప్రత్యేక చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

## ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో వన మహోత్సవం



**గంభీరావుపేట తెలంగాణ పత్రిక జులై 7**
రాజన్న సిరిసిల్ల గంభీరావుపేట మండల కేంద్రంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో మంగళవారం రోజున వన మహోత్సవం కార్యక్రమం నిర్వహించారు తెలంగాణ ప్రభుత్వ ఆదేశానుసారంగా ప్రతి సంవత్సరం జూలై మొదటి వారంలో వన మహోత్సవం కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతుంది. ఈ వన మహోత్సవ కార్యక్రమాన్ని కళాశాల ప్రిన్సిపల్.ప్రొఫెసర్ వి.విజయలక్ష్మి ప్రారంభించారు ఈ వన మహోత్సవ కార్యక్రమాన్ని ఉద్దేశించి ప్రిన్సిపాల్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ మొక్కలను నాటి పర్యావరణ సమతుల్యతను పరిరక్షించాలని హితవు పలికారు కళాశాల ఆవరణములో వృక్ష శాస్త్ర అధ్యాపకులు సూచరణ్ సౌజన్యంతో 30 రకాల మొక్కలను నాటారు అందులో కొన్ని పూల మొక్కలు మరికొన్ని ఔషధ మొక్కలను కళాశాల అధ్యాపకులు విద్యార్థిని విద్యార్థులు కలిసిమొక్కలను నాటారు ఈ వన మహోత్సవ కార్యక్రమంలో వైస్. ప్రిన్సిపాల్ ప్రభాకర్, ఆంజనేయులు,పాక ధర్మపురి,శ్రావణ్ కుమార్, ఆది విష్ణు, వి వాణి, కెవి.బిక్షమయ్య, బి.శ్రీనివాస్, మనోహర్,కృష్ణ ప్రసాద్, మహేష్,భార్గవి, దీపిక తదితర అధ్యాపకులు, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## మున్నూరు కాపు సంఘం ఆధ్వర్యంలో సర్ పై శిబిరం

**ముధోల్: 07జూలై(తెలంగాణ పత్రిక)**



నియోజకవర్గ కేంద్రమైన ముధోల్ లోని జీఎం గార్డెన్ లో మంగళవారం ఓటర్ల జాబితాపై ప్రత్యేక సమగ్ర సవరణ (సర్-ూ×=) ఫారాల నమోదు కార్యక్రమాన్ని ముధోల్ మున్నూరు కాపు టౌన్ సంఘం ఆధ్వర్యంలో ప్రత్యేక కౌంటర్లను ఏర్పాటు చేశారు. కేంద్ర ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు ప్రతి ఓటరు కు బీఎల్ఓ వద్ద తీసుకున్న ఫారాలు, ఆధార్ కార్డు, పాత ఓటర్ కార్డు, పాస్ సైజ్ ఫోటోల తో ఫారాలను నింపుకోవడానికి ఉత్సాహాన్ని కనబరిచారు. యువత స్వచ్ఛందంగా ప్రత్యేక కౌంటర్ల వద్ద సర్ ఫారాలను వివరంగా పరిశీలించి ఎలాంటి తప్పులు లేకుండా సుమారు 400పైగా ఫారాలను క్లుప్తంగా నమోదు చేశారు.సర్ శిబిరాన్ని తహసిల్దార్ శ్రీలత పరిశీలించి బిఎల్ఓలకు పలు సలహాలు సూచనలు అందజేసి మాట్లాడారు.ఓటు జాబితాలో ఓటు హక్కు కొనసాగాలంటే తప్పనిసరిగా సర్ పారాన్ని ఏలాంటి తప్పులు లేకుండా దరఖాస్తులు చేసుకోవాలన్నారు. ఓటు జాబితాకు సర్ ఎంతో ప్రాధాన్యతను కలిగి ఉందన్నారు. మున్నూరు కాపు సంఘం ఆధ్వర్యంలో దరఖాస్తు ఫారాలను నింపడం ఎంతోఅభినందనీయమన్నారు. ప్రతి ఒక్కరు ఈ అవకాశా న్ని సద్వినియోగం కావాలన్నారు.

# ఫర్టిలైజర్ యాప్‌ను సద్వినియోగం చేసుకోవాలిసాగు అవసరాలకు అనుగుణంగా ముందుగానే బుకింగ్ చేసుకోవాలి





**-జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్**

**సిరిసిల్ల జిల్లా ప్రతినిధి, జూలై 07, తెలంగాణ పత్రిక**
రైతులు ప్రభుత్వం అందుబాటులోకి తీసుకొచ్చిన ఫర్టిలైజర్ యాప్ సేవలను సద్వినియోగం చేసుకొని తమ సాగు అవసరాలకు అనుగుణంగా ముందుగానే ఎరువులను బుక్ చేసుకోవాలని జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ సూచించారు.మంగళవారం తంగళ్లపల్లి మండలం జిల్లెల గ్రామంలోని గ్రోమోర్ కేంద్రం, నేరేళ్ల ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం (పీఏసీఎస్)ను జిల్లా కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయా కేంద్రాల్లో యూరియా నిల్వలు, ఇటీవల వచ్చిన ఎరువుల పరిమాణం, రైతులు ఫర్టిలైజర్ యాప్ ద్వారా చేసిన బుకింగ్ వివరాలను మొబైల్ యాప్‌తో పాటు రిజిస్టర్లలో పరిశీలించారు. గోదాముల్లో ఉన్న ఎరువుల నిల్వలను స్వయంగా తనిఖీ చేసి అధికారులకు పలు సూచనలు చేశారు.ఈ సందర్భంగా యూరియా కొనుగోలు కోసం వచ్చిన రైతులతో జిల్లా కలెక్టర్ నేరుగా మాట్లాడారు. వారు ఏ గ్రామం నుంచి వచ్చారు, ఎన్ని ఎకరాల్లో సాగు చేస్తున్నారు, ఏ పంటలు పండిస్తున్నారు, ఫర్టిలైజర్ యాప్‌ను వినియోగిస్తున్నారా, యాప్ ద్వారా సేవలు ఎలా అందుతున్నాయనే విషయాలను అడిగి తెలుసుకున్నారు.రైతులు స్పందిస్తూ, ఫర్టిలైజర్ యాప్ అందుబాటులోకి వచ్చిన తర్వాత ఎరువుల కోసం ఎక్కువసేపు క్యూల్లో నిలబడాల్సిన అవసరం తగ్గిందని తెలిపారు. తమకు అనుకూలమైన సమయంలో, అందుబాటులో ఉన్న ఏ ఎరువుల దుకాణంలోనైనా బుక్ చేసుకున్న యూరియాను పొందే అవకాశం కలిగిందని కలెక్టర్‌కు వివరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ మాట్లాడుతూ, రైతుల సౌలభ్యం కోసం ప్రభుత్వం ఫర్టిలైజర్ యాప్‌ను రూపొందించిందని, ప్రతి రైతు ఈ సేవలను తప్పనిసరిగా వినియోగించుకోవాలని కోరారు. అవసరానికి అనుగుణంగా ముందుగానే యాప్‌లో బుకింగ్ చేసుకోవడం ద్వారా ఎలాంటి ఇబ్బందులు లేకుండా ఎరువులు పొందవచ్చని చెప్పారు. జిల్లాలో ప్రస్తుతం యూరియాతో పాటు ఇతర ఎరువుల కొరత లేదని, రైతులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని స్పష్టం చేశారు. ప్రస్తుత వాతావరణ పరిస్థితులను దృష్టిలో ఉంచుకొని వ్యవసాయ శాఖ అధికారుల సలహాలు, సూచనల మేరకు పంటల సాగు చేపట్టాలని కలెక్టర్ సూచించారు. వరితో పాటు ఆయిల్ పామ్ తదితర ప్రత్యామ్నాయ పంటల సాగుపై కూడా రైతులు దృష్టి సారించాలని తెలిపారు.ఈ తనిఖీల్లో జిల్లా వ్యవసాయ అధికారి అఫ్జల్ బేగం, వ్యవసాయ శాఖ అధికారులు, పీఏసీఎస్ ప్రతినిధులు, సంబంధిత సిబ్బంది పాల్గొన్నారు.

# ప్రజా సైనిక దళపతికి శ్రీశ్రీ అవార్డు

**-విజయవాడ కవి సమ్మేళనంలో మహమ్మద్ ముస్తఫాకు ఘన సత్కారం**





**కొత్తగూడెం , జూలై 7 (తెలంగాణ పత్రిక):**
సవ్యసాచి, శ్రీశ్రీ కళావేదిక సంయుక్త ఆధ్వర్యంలో విజయవాడలో నిర్వహించిన కవి సమ్మేళనంలో రామవరం పరిరక్షణ కమిటీ అధ్యక్షుడు మహమ్మద్ ముస్తఫాకు "శ్రీశ్రీ అవార్డు" ప్రదానం చేశారు. ఈ సందర్భంగా మహమ్మద్ ముస్తఫా "రాజ్యం -- స్వరాజ్యం -- స్వాహారాజ్యం" అనే సామాజిక చైతన్య కవితను వినిపించారు. ప్రస్తుత రాజకీయ పరిస్థితులు, ప్రజా సమస్యల పట్ల నిర్లక్ష్యం, ధనార్జనే లక్ష్యంగా మారిన రాజకీయాలపై తన కవిత ద్వారా విమర్శనాత్మకంగా స్పందించారు. ఆయన కవితకు కార్యక్రమంలో పాల్గొన్న ప్రముఖ కవులు, సాహితీవేత్తలు, వివిధ రాష్ట్రాల నుంచి వచ్చిన ప్రతినిధులు ప్రశంసలు అందజేశారు. శ్రీశ్రీ కళావేదిక చైర్మన్, ప్రముఖ కవి, రచయిత, కళారత్న డాక్టర్ కత్తిమండ ప్రతాప్, జాతీయ అధ్యక్షురాలు ఈశ్వరి భూషణం, జాతీయ ప్రణాళిక అధికారి డాక్టర్ పార్థసారథి చేతుల మీదుగా మహమ్మద్ ముస్తఫాకు సన్మాన పత్రం, జ్ఞాపిక (షీల్డ్) అందజేసి ఘనంగా సత్కరించారు. సత్కారం అనంతరం మహమ్మద్ ముస్తఫా మాట్లాడుతూ, నేడు కళాకారులు, కవులకు తగిన ప్రోత్సాహం లభించడం లేదన్నారు. ప్రజా చైతన్యానికి కలం ఒక ఖడ్గమని, ఆ ఖడ్గాన్ని సమాజ హితం కోసం వినియోగించకపోతే జరిగే అకృత్యాలకు పరోక్షంగా మౌనం వహించిన వారందరూ బాధ్యులవుతారని పేర్కొన్నారు. తనకు లభించిన ఈ అవార్డును వ్యక్తిగత గౌరవంగా కాకుండా రామవరం గ్రామ ప్రజల గౌరవంగా భావిస్తున్నట్లు తెలిపారు.

# డబుల్ మర్డర్ కేసులో సంచలన తీర్పు

**-నిందితుడికి రెండు హత్య కేసుల్లో యావజ్జీవ కారాగార శిక్ష**
**-పోలీసులు, పబ్లిక్ ప్రాసిక్యూటర్లను అభినందించిన జిల్లా ఎస్పీ మహేష్ బి. గిత్నే**



**గంభీరావుపేట, జూలై 07, తెలంగాణ పత్రిక**
రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట పోలీస్ స్టేషన్‌లో నమోదైన రెండు వేర్వేరు హత్య కేసుల్లో నిందితుడికి జిల్లా ప్రధాన న్యాయమూర్తి నీరజ మంగళవారం యావజ్జీవ కారాగార శిక్ష విధిస్తూ కీలక తీర్పు వెలువరించారు. ఈ విషయాన్ని జిల్లా ఎస్పీ మహేష్ బి. గితే వెల్లడించారు.ఈ సందర్భంగా కేసులను పకడ్బందీగా దర్యాప్తు చేసి, న్యాయస్థానంలో బలమైన సాక్ష్యాధారాలను సమర్పించడం ద్వారా నిందితుడికి శిక్ష పడేలా కృషి చేసిన పోలీసు అధికారులు, పబ్లిక్ ప్రాసిక్యూటర్లు, కోర్టు సిబ్బందిని జిల్లా ఎస్పీ ప్రత్యేకంగా అభినందించారు.

**మొదటి హత్య కేసు వివరాలు**
గంభీరావుపేట మండలం కొత్తపల్లి గ్రామానికి చెందిన వంగా సందీప్ రెడ్డి, అదే గ్రామానికి చెందిన బీనబోయిన దేవయ్య మధ్య భూ వివాదాలు కొనసాగుతున్నాయి. ఈ క్రమంలో 2018 మార్చి 17న కుటుంబ వేడుకలో పాల్గొన్న దేవయ్యపై సందీప్ రెడ్డి కత్తితో దాడి చేయగా దేవయ్య మృతి చెందాడు. మృతుడి తండ్రి బీనబోయిన సిద్ధిరాములు ఇచ్చిన ఫిర్యాదు మేరకు అప్పటి సీఐ బన్సీలాల్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టి నిందితుడిని అరెస్టు చేసి కోర్టులో చార్జ్‌షీట్ దాఖలు చేశారు.

**రెండో హత్య కేసు వివరాలు**
అదే నిందితుడు వంగా సందీప్ రెడ్డికి కామారెడ్డి జిల్లాకు చెందిన మన్నె నరసింహులుతో కూడా భూ వివాదాలు ఉన్నాయి. 2022 జూలై 31న నరసింహులు తన స్నేహితులతో కలిసి ఉండగా సందీప్ రెడ్డి గొడ్డలితో దాడి చేయడంతో నరసింహులు అక్కడికక్కడే మృతి చెందాడు. మృతుడి బంధువు మన్నె రాజు ఫిర్యాదు మేరకు అప్పటి సీఐ మొగిలి కేసు నమోదు చేసి దర్యాప్తు పూర్తి చేసి నిందితుడిపై చార్జ్‌షీట్ దాఖలు చేశారు.

**బలమైన సాక్ష్యాలతో నేరం రుజువు**
కోర్టు విచారణలో అదనపు ఎస్పీ చంద్రయ్య పర్యవేక్షణలో కోర్టు మానిటరింగ్ ఎస్ఐ రవీందర్ నాయుడు, కోర్టు కానిస్టేబుల్ శ్రీనివాస్, అప్పటి మరియు ప్రస్తుత సీఐలు మొగిలి, బన్సీలాల్, వెంకటేష్, గంభీరావుపేట ఎస్ఐ శ్రీకాంత్, కోర్టు మానిటరింగ్ కానిస్టేబుల్ నవీన్ సమన్వయంతో మొత్తం 20 మంది సాక్షులను ప్రవేశపెట్టారు. ప్రాసిక్యూషన్ తరఫున అప్పటి పబ్లిక్ ప్రాసిక్యూటర్ పెంట శ్రీనివాస్ వాదనలు వినిపించారు.శాస్త్రీయ, సాంకేతిక ఆధారాలు, సాక్ష్యాలను పరిశీలించిన జిల్లా ప్రధాన న్యాయమూర్తి రెండు హత్య కేసుల్లోనూ నిందితుడు వంగా సందీప్ రెడ్డి దోషిగా తేల్చి యావజ్జీవ కారాగార శిక్ష విధిస్తూ తీర్పు వెలువరించారు.ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మహేష్ బి. గితే మాట్లాడుతూ, నేరం చేసిన వారు ఎవరూ చట్టం నుంచి తప్పించుకోలేరని, సమగ్ర దర్యాప్తు, పటిష్ఠమైన సాక్ష్యాధారాలు, పోలీసు--ప్రాసిక్యూషన్ సమన్వయంతో నిందితులకు తప్పనిసరిగా శిక్ష పడేలా చర్యలు తీసుకుంటామని అన్నారు. సమాజంలో నేరాల నియంత్రణకు కఠిన శిక్షలు అవసరమని పేర్కొన్నారు.ఈ కేసుల్లో విశేషంగా కృషి చేసిన అదనపు ఎస్పీ చంద్రయ్య, అప్పటి పబ్లిక్ ప్రాసిక్యూటర్ పెంట శ్రీనివాస్, ప్రస్తుత డీఎస్పీ నాగేంద్రచారి, సీఐలు మొగిలి, బన్సీలాల్, వెంకటేష్, కోర్టు మానిటరింగ్ ఎస్ఐ రవీందర్ నాయుడు, కోర్టు కానిస్టేబుల్ శ్రీనివాస్, గంభీరావుపేట ఎస్ఐ శ్రీకాంత్, కోర్టు మానిటరింగ్ కానిస్టేబుల్ నవీన్‌లను జిల్లా ఎస్పీ ప్రత్యేకంగా అభినందించారు.

# రహదారుల వెంట మొక్కల నాటకానికి ముందు రహదారి హద్దులు నిర్ణయించాలి

**-జిల్లా కలెక్టర్‌కు సర్పంచుల వినతి**

జగిత్యాల,తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి,జూలై 7:

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా నిర్వహిస్తున్న వన మహోత్సవం కార్యక్రమంలో భాగంగా రహదారుల వెంట చేపట్టనున్న మొక్కల నాటకానికి ముందు రహదారుల అధికారిక హద్దులు, విస్తీర్ణాన్ని సంబంధిత శాఖలు స్పష్టంగా నిర్ణయించాలని కోరుతూ జగిత్యాల జిల్లా కలెక్టర్‌కు పలువురు సర్పంచులు వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా సర్పంచులు మాట్లాడుతూ, రహదారుల అసలు హద్దులను నిర్ధారించకుండా మొక్కలు నాటితే భవిష్యత్తులో రహదారుల విస్తరణ పనుల సమయంలో వాటిని తొలగించాల్సిన పరిస్థితులు ఏర్పడే అవకాశముందని ఆందోళన వ్యక్తం చేశారు. అలాగే రైతుల వ్యవసాయ భూములు, పంటలకు కూడా ఇబ్బందులు కలిగే ప్రమాదం ఉందన్నారు.అందువల్ల రహదారులు మరియు భవిష్యత్తు విస్తరణకు అవసరమైన స్థలాన్ని రెవెన్యూ,రహదారుల శాఖ, గ్రామీణ మౌలిక వసతుల శాఖ అధికారులు సంయుక్తంగా గుర్తించి హద్దులు నిర్ణయించిన అనంతరం మాత్రమే మొక్కల నాటకం చేపట్టాలని వారు విజ్ఞప్తి చేశారు.ఇలా చేస్తే ప్రభుత్వం నాటే మొక్కలు శాశ్వతంగా సంరక్షణ పొందడంతో పాటు రైతులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తవని, భవిష్యత్తులో రహదారుల విస్తరణ అవసరం వచ్చినా చెట్లను నరకాల్సిన పరిస్థితి ఉండదని పేర్కొన్నారు.ఈ మేరకు జిల్లా కలెక్టర్‌తో పాటు జిల్లా పంచాయతీ అధికారి, రహదారుల శాఖ ఉన్నతాధికారి,జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి మరియు సంబంధిత మండల అధికారులకు వినతిపత్రం అందజేశారు.ఈ కార్యక్రమంలో సర్పంచులు రాజేందర్, సతీష్, రవి, లక్ష్మి--రవి, గంగన్న, స్వామిరెడ్డి--కవిత, వంశీ తదితరులు పాల్గొన్నారు.



# ఉచిత వైద్య శిబిరంఅభయ హస్తం వారి ఆధ్వర్యంలో

కోటగిరి తెలంగాణ ప త్రిక 7.

కోటగిరి మండలంలోని రాంపూర్ గ్రామపంచాయతీ కార్యాలయంలో అభయ హస్తం ఫౌండేషన్ వారి ఆధ్వర్యంలో స్టార్ హాస్పిటల్ వారి వైద్యుల సహకారంతో గ్రామస్తులకు ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహించారు. ఈ శిబిరంలో బీపీ షుగర్ థైరాయిడ్ వ్యాధులకు పరీక్షలు నిర్వహించి ఉచితంగా స్థానిక సర్పంచ్ శామ్మీబాయి శంకర్ చేతుల మీదుగా మందులను పంపిణీ చేశారు. ఈ శిబిరం సందర్భంగా కోటగిరి సర్పంచుల ఫోరం అధ్యక్షులు బర్ల మధుకర్ మాట్లాడుతూ.... మండలంలోని వివిధ గ్రామాలలో అభయ హస్తం ఫౌండేషన్ వారి



ఆధ్వర్యంలో ఉచితంగా శిబిరాలను నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ శిబిరాలను గ్రామస్తులు సద్వినియోగం పరచుకోవాలని ఆయన కోరారు. కోటగిరి నుండి బోధన్ వెళ్లే ప్రధాన రహదారి పక్కన అంగడి బజార్ వద్ద స్టార్ హాస్పిటల్ నూతనంగా వైద్య సేవలు అందించుటకు అందుబాటులో ఉందన్నారు. అత్యవసర నిమిత్తం వైద్యం చేసుకోవడానికి స్టార్



హాస్పిటల్ డాక్టర్లు ఉంటారని తెలిపారు. ఈ కార్యక్రమంలో స్టార్ హాస్పిటల్ వైద్యులు అఖిల్ గణేష్ స్థానిక సర్పంచ్ సామ్మీబాయి శంకర్ ఉప సర్పంచ్ కోటగిరి మండల సర్పంచ్ల ఫోరం అధ్యక్షులు మధుకర్ గ్రామ పెద్దలు రంగారావు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# తంగళ్లపల్లి మండల రెవెన్యూ కార్యాలయంలో తనిఖీ






**-జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్**
**-రెవెన్యూ అధికారులు సమయ పాలన పాటించాలి**
**-భూ భారతి, సాదాబైనామా దరఖాస్తులు పరిష్కరించాలి**

సిరిసిల్ల జిల్లా ప్రతినిధి, జూలై 07, తెలంగాణ పత్రిక

రెవెన్యూ అధికారులు, సిబ్బంది సమయ పాలన పాటించాలని జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ ఆదేశించారు. తంగళ్లపల్లి మండల కేంద్రంలోని రెవెన్యూ కార్యాలయంలో జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ మంగళవారం తనిఖీ చేశారు. అధికారులు, సిబ్బంది హాజరు రిజిస్టర్ పరిశీలించారు. మొత్తం సిబ్బంది ఎందరు ఉన్నారు అని ఆరా తీశారు. కార్యాలయంలో పరిశీలించారు. భూ భారతి, సాదాబైనామా దరఖాస్తులపై ఆరా తీశారు. పలు దరఖాస్తులు పరిశీలించారు. జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ మాట్లాడుతూ.. అధికారులు, సిబ్బంది విధులకు సమయానికి రావాలని సూచించారు. నిత్యం ప్రజలకు అందుబాటులో ఉండి సేవలు అందించాలని ఆదేశించారు. భూ భారతి, సాదాబైనామా కింద వచ్చిన దరఖాస్తులను పరిశీలించి.. నిర్ణీత గడువులోగా పరిష్కరించాలని తెలిపారు. కార్యాలయంలోని అన్ని ఫైళ్లను జాగ్రతగా భద్రపరచాలని, ఆవరణ అంతా పరిశుభ్రంగా ఉండేలా చూసుకోవాలని ఆదేశించారు. పరిశీలనలో ఇంచార్జి తహసీల్దార్ మురళి సిబ్బంది తదితరులు ఉన్నారు

# గుప్పెడు గింజలతో పచ్చదనానికి శ్రీకారం..
# అంకంపాలెం పాఠశాలలో సీడ్ బాల్స్ తయారీ



తెలంగాణ పత్రిక దమ్మపేట జూలై 7

దమ్మపేట: పర్యావరణ పరిరక్షణలో విద్యార్థులకు అవగాహన కల్పించేందుకు దమ్మపేట మండలంలోని అంకంపాలెం పాఠశాలలో గుప్పెడు గింజల (సీడ్ బాల్స్) తయారీ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో డిప్యూటీ డైరెక్టర్ చందన, ఏటిడీఓ చంద్రమోహన్ పాల్గొని విద్యార్థులను అభినందించారు. డీడీ, పీఓ ఆదేశాల మేరకు నిర్వహించిన ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయురాలు శారద ఆధ్వర్యంలో ఉపాధ్యాయులు, వార్డెన్ నాగమణి, విద్యార్థినీ--విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు. మట్టి, సేంద్రియ ఎరువు, వివిధ రకాల విత్తనాలతో గుప్పెడు గింజలను తయారు చేశారు. ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ, పర్యావరణ పరిరక్షణ



ప్రతి ఒక్కరి బాధ్యత అని పేర్కొన్నారు. విద్యార్థులు తయారు చేసిన గుప్పెడు గింజలను వర్షాకాలంలో కొండ ప్రాంతాలు, ఖాళీ ప్రదేశాలు, అటవీ ప్రాంతాల పరిసరాల్లో చల్లడం ద్వారా పచ్చదనాన్ని పెంపొందించవచ్చని సూచించారు. ఇటువంటి కార్యక్రమాలు విద్యార్థుల్లో ప్రకృతిపై ప్రేమ, పర్యావరణ పరిరక్షణపై అవగాహనతో పాటు సామాజిక బాధ్యతను పెంపొందిస్తాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో హెచ్ఎం శారద, వార్డెన్ నాగమణి, ఉపాధ్యాయులు, విద్యార్థినీ--విద్యార్థులు పాల్గొన్నారు.

# వరంగల్ పోలీస్ కమిషనర్‌ను కలిసిన ఎమ్మెల్యే యశస్విని రెడ్డి

**పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్యే**



పాలకుర్తి/తొర్రూరు(తెలంగాణ పత్రిక)ప్రతినిధి పున్నం సారయ్య :

వరంగల్ నూతన పోలీస్ కమిషనర్‌గా ఇటీవల బాధ్యతలు స్వీకరించిన ఐపీఎస్ అధికారి ఎన్. శ్వేతా రెడ్డిని పాలకుర్తి ఎమ్మెల్యే యశస్విని రెడ్డి మంగళవారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే యశస్విని రెడ్డి పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. వరంగల్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో శాంతిభద్రతల పరిరక్షణతో పాటు ప్రజలకు మెరుగైన పోలీసు సేవలు అందించేందుకు చేపట్టే కార్యక్రమాలు విజయవంతం కావాలని ఆకాంక్షించారు. పాలకుర్తి నియోజకవర్గానికి సంబంధించిన శాంతిభద్రతల అంశాలు, ప్రజా సమస్యల పరిష్కారంలో పోలీసు శాఖ సహకారం కొనసాగాలని ఎమ్మెల్యే కోరారు. ప్రజలకు సమర్థవంతమైన సేవలు అందించేందుకు పోలీసు శాఖ ఎల్లప్పుడూ కట్టుబడి ఉంటుందని పోలీస్ కమిషనర్ ఎన్. శ్వేతా రెడ్డి తెలిపారు.

# అయోధ్య కానుకల చోరీపై సీబీఐ విచారణ జరపాలి: సీపీఐ

**-కానుకల చోరీపై బీజేపీ బాధ్యత వహించాలి**
**-తొర్రూరులో సీపీఐ ఆధ్వర్యంలో రాస్తారోకో నిర్వహణ**



పాలకుర్తి/తొర్రూరు(తెలంగాణ పత్రిక)ప్రతినిధి పున్నం సారయ్య :

అయోధ్య రామమందిరంలో భక్తులు సమర్పించిన కానుకల చోరీ వ్యవహారంపై వెంటనే సీబీఐ విచారణ జరిపించి, బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని సీపీఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి తక్కళ్లపల్లి శ్రీనివాసరావు డిమాండ్ చేశారు. ఈ మేరకు మంగళవారం మహబూబాబాద్ జిల్లా తొర్రూరులో సీపీఐ ఆధ్వర్యంలో రాస్తారోకో నిర్వహించారు. ఈ సందర్భంగా తక్కళ్లపల్లి శ్రీనివాసరావు మాట్లాడుతూ, అయోధ్య రామమందిరంలో భక్తుల కానుకల దుర్వినియోగం, చోరీ ఆరోపణలు వెలుగులోకి వచ్చినప్పటికీ కేంద్ర ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందని విమర్శించారు. ఘటనపై పూర్తి స్థాయి సీబీఐ విచారణ జరిపి వాస్తవాలను వెలుగులోకి తీసుకురావాలని కోరారు.

**దేవాలయాల పవిత్రతకు భంగం కలగొద్దు**

హిందుత్వం పేరుతో రాజకీయాలు చేస్తున్న బీజేపీ ప్రభుత్వం దేవాలయాల సంపదను రక్షించడంలో విఫలమైందని ఆరోపించారు. ఆలయాల ఆస్తులు, భక్తుల విశ్వాసం కాపాడాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందని పేర్కొన్నారు. దేవుడికి చెందిన ఆస్తి దేవుడికే దక్కాలని, ఆలయాల పవిత్రతకు భంగం కలిగించే చర్యలను సహించబోమని స్పష్టం చేశారు. రామమందిరం అంశంలో జరిగిన పరిణామాలు భక్తుల మనోభావాలను దెబ్బతీసే విధంగా ఉన్నాయని, దీనిపై పారదర్శక దర్యాప్తు జరిపి బాధ్యులను శిక్షించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సీపీఐ జిల్లా కార్యదర్శి బి. విజయసారథి, మాజీ రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు తమ్మెర విశ్వేశ్వరరావు, రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు బి. అజయ్ సారథి రెడ్డి, నన్ను సుధాకర్ రెడ్డి, కట్టెబోయిన శ్రీనివాస్, ఓం భిక్షపతి, బందు మహేందర్, కిరణ్, లక్ష్మణ్, పెరుగు కుమార్, రేశపల్లి నవీన్, చింతకుంట్ల వెంకన్న, మామిండ్ల సాంబలక్ష్మి, కట్లోజు పాండురంగాచారి, వరిపల్లి వెంకన్న, నెల్లూరు నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.




# జనరల్ ఫండ్, పంచాయతీకి మళ్లీస్తే అభివృద్ధి వేగవంతం

-తల్లాడ సర్పంచ్

ఖమ్మం జిల్లా ప్రతినిధి: జూలై 8 తెలంగాణ పత్రిక

తెలంగాణ ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి ఇచ్చిన హామీ మేరకు జనరల్ ఫండ్స్ పంచాయతీ ఫండ్సుగా మళ్లించినట్లయితే అభివృద్ధి వేగవంతంగా జరుగుతుందని తల్లాడ సర్పంచ్ పి. నాగేశ్వరరావు (చిన్నబ్బాయి) అన్నారు. మంగళవారం ఆయన తెలంగాణ పత్రికతో మాట్లాడుతూ, తాను ఎన్నికైన దగ్గర నుండి పంచాయతీ అభివృద్ధి పట్ల చిత్తశుద్ధితో పని చేస్తున్నానని తెలిపారు. డ్రైనేజీలను పూడికతీయించి ఎప్పటికప్పుడు మురికినీరు నిలువ కాకుండా పారుదలని సక్రమంగా జరిగేటట్టు చూస్తున్నామన్నారు. ప్రతిరోజు చెత్త సేకరించి డంపింగ్ లో శాంగ్ రేషన్ చేస్తు, శానిటైజర్ తో పట్టణాన్ని శుద్ధి చేస్తు, దోమలను నివారిస్తున్నామన్నారు. అదేవిధంగా, 400 కొత్త లైట్లతో పట్టణంలో వెలుగులు నింపామన్నారు. వివిధ రకాల 15 వేల మొక్కలను నర్సరీలో వేపుగా పెంచామని వాటిని జూలై రెండవ వారంలో పట్టణంలో అన్ని వార్డు ల్లో నాటతమని చెప్పారు. తల్లాడని గ్రీనరీ పట్టణంగా తీర్చిదిద్దుతానని తెలిపారు. మిషన్ భగీరథ ద్వారా వచ్చే మంచినీరు




వారాల తరబడి తల్లాడికి రావటం లేదని, మంచినీటి కోసం ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని, రింగురోడ్డు సెంటర్లో రెండు పైపులైన్లు పగిలి పది రోజుల నుండి వృధాగా నీరు పోతున్న, పట్టించుకోవడంలేదని అన్నారు. నీటి ఎద్దడిని తట్టుకోవడం కోసం 18 మోటర్ల ద్వారా ప్రవేట్ వాటర్ ట్యాంకులతో నీరు సరఫరా చేస్తూ, ప్రజలకు మంచి నీటి కొరత లేకుండా చూస్తున్నామని చెప్పారు. గతంలో కోతులు, కుక్కల బెడద తీవ్రంగా ఉండేదని, వాటిని నివారించడంలో సఫలీకృతమ య్యామని చెప్పారు. పట్టణం సుందరీకరణలో భాగంగా డ్రైనేజీ వ్యవస్థని పునరుద్ధరించడం కోసం నిధులు అవసరం ఉన్నాయని అన్నారు. 30 ఏళ్ల నాటి సిసి రోడ్లు నెర్రెలుభారీ రాకపోకలకు అంతరాయం కలిగిస్తున్నాయని వాటన్నిటిని పునర్మించాల్సిన అవసరం ఉందన్నారు. పట్టణ అభివృద్ధి కొరకు సత్తుపల్లి ఎమ్మెల్యే రాగమయిద్వారా అధిక నిధులు తెచ్చి అభివృద్ధి చేస్తానని అన్నారు. జాతీయ ఫిఫిటిన్ ఫైనాన్స్ నిధులు రావటం లేదన్నారు. ముఖ్యంగా జనరల్ ఫండ్ ని పంచాయతీకి బదిలీ చేసే జీవోని ప్రభుత్వం తీసుకురావాలని కోరారు. తాను పదవులోకి వచ్చిన తర్వాత వందలాది కొత్త పెన్షన్లను దరఖాస్తు చేశామని ఇప్పటివరకు మంజూరు కాలేదన్నారు కొత్త, పాత పెన్షన్లు గత నాలుగు ఏళ్లుగా పేరుకు పోయి ఉన్నాయని తెలిపారు. ప్రభుత్వం సత్వరం పెన్షన్లు మంజూరు చేయాలని కోరారు. సర్పంచ్ వెంట పంచాయతీ సెక్రెటరీ హరికృష్ణ ఉన్నారు.

# పూల, పండ్ల మొక్కలను పంపిణీ చేసిన తిప్పయిపల్లి గ్రామ పంచాయతీ పాలకవర్గం

-ప్రతి ఇంటిలో మొక్కలు నాటి సంరక్షించాలని ప్రజలకు పిలుపు

సిరిసిల్ల జిల్లా ప్రతినిధి, జూలై 07, తెలంగాణ పత్రిక

పర్యావరణ పరిరక్షణతో పాటు గ్రామాన్ని మరింత పచ్చదనంతో తీర్చిదిద్దే లక్ష్యంతో తిప్పయిపల్లి గ్రామ పంచాయతీ ఆధ్వర్యంలో గ్రామ ప్రజలకు పూల, పండ్లతో పాటు వివిధ రకాల మొక్కలను పంపిణీ చేశారు. గ్రామ సర్పంచ్ రాజేశం, ఉపసర్పంచ్, వార్డు సభ్యులు కలిసి ట్రాక్టర్ ద్వారా గ్రామంలోని ప్రతి ఇంటి వద్దకు వెళ్లి మొక్కలను అందజేశారు. మొక్కలను పంపిణీ చేయడంతో పాటు ప్రతి కుటుంబం తమ ఇంటి పరిసరాల్లో వాటిని నాటి సంరక్షించాలని ప్రజలకు అవగాహన కల్పించారు. మొక్కలు పెరిగితే పర్యావరణ సమతుల్యతకు తోడ్పడటంతో పాటు గ్రామానికి ఆహ్లాదకరమైన వాతావరణం ఏర్పడుతు ందని వివరించారు. ఈ సందర్భంగా సర్పంచ్ రాజేశం మాట్లాడుతూ, ప్రతి ఒక్కరూ కనీసం ఒక మొక్కను నాటి దానిని బాధ్యతగా పెంచాలని కోరారు. గ్రామాన్ని హరితహారంలో ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దేందుకు గ్రామ ప్రజలందరూ సహకరించాలని పిలుపు నిచ్చారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు నరెడ్ల గౌతమ్ రెడ్డి, పర్లపెల్లి సురేష్, బొక్కెన నరేష్, గంగుల వెంకటేష్, బొక్కెన హరీష్, ఫీల్డ్ అసిస్టెంట్ గడ్డం శేఖర్, మహిళా సమాఖ్య సీఏ దుబ్బాక సుజాత, గ్రామ పంచాయతీ సిబ్బంది, మహిళలు, యువత, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.



# గిరిజన సంక్షేమ కమిటీ చైర్మన్‌గా పాయం వెంకటేశ్వర్లు

-తెలంగాణ శాసనసభ కీలక బాధ్యతలు అప్పగింత.
-గిరిజన అభ్యున్నతే ధ్యేయమని స్పష్టం.

భద్రాద్రి కొత్తగూడెం తెలంగాణ పత్రిక జూలై 7

తెలంగాణ రాష్ట్రంలోని గిరిజనుల సంక్షేమం, అభివృద్ధికి మరింత వేగం తీసుకురావాలనే లక్ష్యంతో తెలంగాణ శాసనసభ కీలక నిర్ణయం తీసుకుంది. తెలంగాణ శాసనసభ అసెంబ్లీ మరియు రిజిస్టర్డ్ షెడ్యూల్డ్ తెగల ట్రైబల్ వెల్ఫేర్ కమిటీ చైర్మన్‌గా పాయం వెంకటేశ్వర్లు నియమితులయ్యారు. ఈ మేరకు తెలంగాణ శాసనసభ స్పీకర్ ఉత్తర్వులు జారీ చేశారు. రాష్ట్రంలోని షెడ్యూల్డ్ తెగల ప్రాంతాల్లో సంక్షేమ పథకాల అమలు, గిరిజనుల సమస్యలపై సమగ్ర అధ్యయనం, అభివృద్ధి కార్యక్రమాల పర్యవేక్షణ, ప్రభుత్వానికి అవసరమైన సూచనలు చేయడం వంటి కీలక బాధ్యతలను ఈ కమిటీ నిర్వహించనుంది. బాధ్యతలు స్వీకరించిన అనంతరం




చైర్మన్ పాయం వెంకటేశ్వర్లు మాట్లాడుతూ, గిరిజన ప్రాంతాల సమగ్ర అభివృద్ధే తన ప్రధాన లక్ష్యమని తెలిపారు. గిరిజనులకు నాణ్యమైన విద్య, మెరుగైన వైద్య సేవలు, స్వచ్ఛమైన తాగునీరు, మెరుగైన రహదారులు వంటి మౌలిక సదుపాయాల కల్పనకు ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తానని స్పష్టం చేశారు. ప్రభుత్వం అమలు చేస్తున్న గిరిజన సంక్షేమ పథకాలు నిజమైన లబ్ధిదారులకు పూర్తిస్థాయిలో చేరేలా క్షేత్రస్థాయిలో విస్తృత పర్యటనలు నిర్వహించి అధికారులతో సమీక్ష సమావేశాలు చేపడతామని వెల్లడించారు. అలాగే కమిటీ ఆధ్వర్యంలో మండల స్థాయిలో ప్రజావాణి కార్యక్రమాలను నిర్వహించి గిరిజనుల సమస్యలను నేరుగా తెలుసుకుని, వాటి పరిష్కారానికి తక్షణ చర్యలు తీసుకునేలా కృషి చేస్తామని చెప్పారు. .గిరిజన ప్రాంతాల అభివృద్ధి, సంక్షేమ పథకాల సమర్థ అమలు, ప్రజల సమస్యల పరిష్కారంలో కమిటీ కీలక పాత్ర పోషిస్తుందనే ఆశాభావం వ్యక్తమవుతోంది. పాయం వెంకటేశ్వర్లుకు ఈ కీలక బాధ్యతలు అప్పగించడంపై గిరిజన సంఘాలు, ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు హర్షం వ్యక్తం చేస్తూ అభినందనలు తెలియజేస్తున్నారు.

# బీజేపీ అంగ సంస్థలా ఎన్నికల కమిషన్ వ్యవహరిస్తోంది : సీపీఐ

-అర్హులైన ఓటర్ల హక్కులను కాలరాయొద్దని డిమాండ్

తొర్రూరులో ముగిసిన సీపీఐ మహబూబాబాద్ ఎ జిల్లా రాజకీయ శిక్షణ తరగతులు

పాలకుర్తి/తొర్రూరు(తెలంగాణ పత్రిక)ప్రతినిధి పున్నం సారయ్య : కేంద్ర ఎన్నికల సంఘం చేపట్టిన ప్రత్యేక ఓటర్ల జాబితా సవరణ (ఎస్ఐఆర్) ప్రక్రియ ప్రజాస్వామ్య స్ఫూర్తికి విరుద్ధంగా మారకూడదని సీపీఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి తక్కళ్లపల్లి శ్రీనివాసరావు అన్నారు. 2002 నాటి ఓటర్ల జాబితాలను ప్రామాణికంగా తీసుకోవడం వల్ల అద్దె ఇళ్లలో నివసించే వారు, వలస కార్మికులు సహా లక్షలాది మంది అర్హులైన ఓటర్లు తమ ఓటు హక్కును కోల్పోయే ప్రమాదం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. తొర్రూరులో నిర్వహించిన మూడు రోజుల రాజకీయ శిక్షణ శిబిరాల ముగింపు సమావేశంలో ఆయన ప్రసంగించారు. నల్ల సుధాకర్‌రెడ్డి అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి బి. విజయసారథి, రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు బి. అజయ్ తదితరులు పాల్గొన్నారు. సాంకేతిక లోపాలు, వయస్సు తారతమ్యాల పేరుతో సామాన్య ప్రజల ఓట్లను తొలగించే ప్రయత్నాలను తీవ్రంగా ఖండిస్తున్నామని పేర్కొన్నారు.

**ఓటర్ల జాబితా సవరణ పారదర్శకంగా నిర్వహించాలి**

బూత్ లెవల్ అధికారుల ద్వారా అడుగుతున్న



పత్రాలు, నిబంధనలపై స్పష్టత లేక ప్రజల్లో గందరగోళం నెలకొందని తక్కళ్లపల్లి శ్రీనివాసరావు అన్నారు. అధికార పక్షానికి లబ్ధి చేకూరేలా విపక్షాలకు అనుకూల ప్రాంతాల్లో ఓట్ల తొలగింపునకు ప్రయత్నాలు జరుగుతున్నాయని ఆరోపించారు. ఓటర్ల ధృవీకరణ కోసం ఆధార్ కార్డుతో పాటు డ్రైవింగ్ లైసెన్స్, రేషన్ కార్డు వంటి ఇతర గుర్తింపు పత్రాలను కూడా అనుమతించాలని డిమాండ్ చేశారు.

**దేశంలో కమ్యూనిజానిదే భవిష్యత్తు : తక్కళ్లపల్లి**

ప్రపంచవ్యాప్తంగా పెట్టుబడిదారీ విధానం సంక్షోభంలో కూరుకుపోతుండగా కమ్యూనిస్టు అనుకూల శక్తులు బలపడుతున్నాయని తక్కళ్లపల్లి శ్రీనివాసరావు పేర్కొన్నారు. దేశంలో నిరుద్యోగం, పేదరికం, ధరల పెరుగుదల, సామాజిక అసమానతలు పెరుగుతున్న నేపథ్యంలో కమ్యూనిజానికే భవిష్యత్తు ఉందని అన్నారు. భారతదేశంలో అనేక నిర్బంధాలను ఎదుర్కొని నేటి వరకు నిలబడ్డ చరిత్ర సీపీఐదేనని చెప్పారు. సమావేశంలో సీపీఐ జిల్లా కార్యదర్శి బి. విజయసారథి, మాజీ రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు తమ్మెర విశ్వేశ్వరరావు, రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు బి. అజయ్, సారధి రెడ్డి, కట్టెబోయిన శ్రీనివాస్, హోమ బిక్షపతి, బందు మహేందర్, కిరణ్, లక్ష్మణ్, పెరుగు కుమార్, రేశపల్లి నవీన్, చింతకుంట్ల వెంకన్న, మామిండ్ల సాంబలక్ష్మి, కట్లోజు పాండురంగాచారి, వరిపల్లి వెంకన్న, నెల్లూరు నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## మున్నూరు కాపు సంఘం ఆధ్వర్యంలో సర్ పై శిబిరం



ముధోల్: 07జూలై(తెలంగాణ పత్రిక)

నియోజకవర్గ కేంద్రమైన ముధోల్ లోని జీఎం గార్డెన్ లో మంగళవారం ఓటర్ల జాబితాపై ప్రత్యేక సమగ్ర సవరణ (సర్-ూ×=) ఫారాల నమోదు కార్యక్రమాన్ని ముధోల్ మున్నూరు కాపు టౌన్ సంఘం ఆధ్వర్యంలో ప్రత్యేక కౌంటర్లను ఏర్పాటు చేశారు. కేంద్ర ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు ప్రతి ఓటరు కు బీఎల్ఓ వద్ద తీసుకున్న ఫారాలు, ఆధార్ కార్డు, పాత ఓటర్ కార్డు, పాస్ సైజ్ ఫోటోల తో ఫారాలను నింపుకోవడానికి ఉత్సాహాన్ని కనబరిచారు. యువత స్వచ్ఛందంగా ప్రత్యేక కౌంటర్ల వద్ద సర్ ఫారాలను వివరంగా పరిశీలించి ఎలాంటి తప్పులు లేకుండా సుమారు 400పైగా ఫారాలను క్లుప్తంగా నమోదు చేశారు.సర్ శిబిరాన్ని తహసిల్దార్ శ్రీలత పరిశీలించి బిఎల్ఓలకు పలు సలహాలు సూచనలు అందజేసి మాట్లాడారు.ఓటు జాబితాలో ఓటు హక్కు కొనసాగాలంటే తప్పనిసరిగా సర్ పారాన్ని ఏలాంటి తప్పులు లేకుండా దరఖాస్తులు చేసుకోవాలన్నారు. ఓటు జాబితాకు సర్ ఎంతో ప్రాధాన్యతను కలిగి ఉందన్నారు. మున్నూరు కాపు సంఘం ఆధ్వర్యంలో దరఖాస్తు ఫారాలను నింపడం ఎంతోఅభినందనీయమన్నారు. ప్రతి ఒక్కరు ఈ అవకాశా న్ని సద్వినియోగం కావాలన్నారు.

# ప్రెస్ నోట్

-కిష్టాపూర్‌లో సర్ ప్రక్రియపై అవగాహన కల్పించిన బీఆర్ఎస్ నాయకులు



మేడ్చల్, జూలై 7 తెలంగాణ పత్రికలి

మేడ్చల్ సర్కిల్ పరిధిలోని పూడూర్--కిష్టాపూర్ డివిజన్‌లోని కిష్టాపూర్ గ్రామంలో మాజీ కౌన్సిలర్ తుడుం గణేష్ ఆధ్వర్యంలో ప్రత్యేక ఓటరు జాబితా సవరణ సర్ కార్యక్రమం మంగళవారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి బీఆర్ఎస్ పార్టీ జిల్లా ఇన్‌చార్జి రాగిడి లక్ష్మారెడ్డి, మేడ్చల్ నియోజకవర్గ ఇన్‌చార్జి చామకూర మహేందర్ రెడ్డి ముఖ్య అతిథులుగా హాజరై ఓటర్లకు ఎన్యూమరేషన్ ఫారాలను పంపిణీ చేసి సర్ ప్రక్రియపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, ఎన్నికల సంఘం చేపట్టిన ప్రత్యేక ఓటరు జాబితా సవరణ కార్యక్రమాన్ని ప్రతి అర్హత కలిగిన ఓటరు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఓటరు జాబితాలో పేరు, చిరునామా, వయస్సు తదితర వివరాలు సక్రమంగా నమోదు అయ్యేలా ప్రతి ఒక్కరూ ఎన్యూమరేషన్ ఫారాలను పూర్తి చేసి అవసరమైన ధ్రువపత్రాలతో సంబంధిత బీఎల్ఓలకు అందజేయాలని సూచించారు. ప్రజాస్వామ్య వ్యవస్థలో ఓటు హక్కు ఎంతో విలువైనదని, ప్రతి పౌరుడు తమ ఓటు హక్కును పరి రక్షించుకోవడంలో బాధ్యతగా వ్యవహరించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ గ్రంథాలయ చైర్మన్ భాస్కర్ యాదవ్, మాజీ మండల అధ్యక్షుడు దయానంద్, మాజీ కో-ఆప్షన్ సభ్యుడు నవీన్ రెడ్డి, మాజీ సర్పంచ్ బాబు యాదవ్, మాజీ సర్పంచ్ వెంకటేష్, శేఖర్ రెడ్డి, కృష్ణ, మోహన్ రెడ్డి, స్థానిక బిఆర్ఎస్ నాయకులు నరేష్, కుమార్, పవన్, సురేష్, ప్రవీణ్, సోను తదితరులు పాల్గొన్నారు.

## జగిత్యాల పికప్ పాయింట్ బేకరీ బ్రెడ్‌లో పురుగు కలకలం



జగిత్యాల, జూలై 7 (తెలంగాణ పత్రిక):

జగిత్యాల పట్టణంలోని పికప్ పాయింట్ బేకరీలో విక్రయించిన బ్రెడ్‌లో పురుగు కనిపించడంతో పట్టణంలో కలకలం రేపింది. ఈ ఘటనతో వినియోగదారులు ఆందోళన వ్యక్తం చేస్తుండగా జిల్లా ఫుడ్ సేఫ్టీ అధికారిణి అనూష బేకరీపై ఆకస్మిక తనిఖీలు నిర్వహించి కేసు నమోదు చెసి దర్యాప్తు ప్రారంభించారు. ఫుడ్ సేఫ్టీ అధికారులు ఆకష్మిఖ తనిఖీలో భాగంగా బేకరీలో ఈగలు ఆలాడంతో అధికారులు విస్మయానికి గురయ్యారు. బేకరీ జయమాన్యంపై అసహనం వ్యక్తం చేస్తూ చర్యలు తప్పవని హెచ్చరించారు.

# డీజిల్ తీసుకుని పొలానికి వెళ్లి.. ప్రమాదంలో రైతు మృతి





వెల్దుర్తిమండల ప్రతినిధి,జులై 07 (తెలంగాణ పత్రిక):

వెల్దుర్తి మండలంలోని శేరిలా గ్రామంలో విషాదం చోటుచేసుకుంది. పొలం గట్టుపై నుంచి జారి బురదలో పడడంతో ఓ కౌలు రైతు మృతిచెందిన ఘటన సోమవారం రాత్రి జరిగింది. గ్రామానికి చెందిన శెంకురు శేకులు (35) గత కొన్నేళ్లుగా గ్రామంలోని ఓ రైతుకు చెందిన వ్యవసాయ భూమిని కౌలుకు తీసుకుని సాగు చేస్తున్నాడు. కరీఫ్ సీజన్ ప్రారంభం కావడంతో వరి నాట్ల కోసం ట్రాక్టర్‌తో భూమిని చదును చేసే పనులు చేపట్టాడు. ఈ క్రమంలో ట్రాక్టర్‌లో డీజిల్ పోసేందుకు డీజిల్ తీసుకుని పొలం వద్దకు వెళ్తుండగా, పొలం గట్టుపై కాలు జారి బురదలో పడిపోయాడు. బురదలో కూరుకుపోవడంతో ఊపిరాడక అక్కడికక్కడే మృతిచెందినట్లు స్థానికులు తెలిపారు. సమాచారం అందుకున్న పోలీసులు ఘటనాస్థలికి చేరుకుని వివరాలు సేకరించారు. కేసు నమోదు చేసి మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం తూప్రాన్ ఏరియా ఆసుపత్రికి తరలించినట్టు వెల్దుర్తి ఎస్ఐ రాజు తెలిపారు. మృతుడికి భార్య విజయతో పాటు ఇద్దరు కుమారులు, ఒక కుమార్తె ఉన్నారు. కుటుంబ పెద్దను కోల్పోవడంతో గ్రామంలో విషాద ఛాయలు అలుముకున్నాయి.

## ఘనంగా ఎమ్మార్పీఎస్ ఆవిర్భవ దినోత్సవ వేడుకలు




ముధోల్: 07జూలై(తెలంగాణ పత్రిక)

మండల కేంద్రంలోని కొత్త బస్టాండ్ వద్ద ఎమ్మార్పీఎస్ 32వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను ఎంఎస్ఎఫ్ నిర్మల్ జిల్లా అధికార ప్రతినిధి, స్టేట్ కన్వీనర్ గాడేకర్ మహేశ్వర్ మాదిగ ఆధ్వర్యంలో మంగళవారం ఘనంగా జరుపుకున్నారు. పద్మశ్రీ మాదిగ మందకృష్ణ జన్మదిన వేడుకల సందర్భంగా కేక్ కట్ చేసి మిఠాయిలను పంచి పెట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 32 సంవత్సరాల క్రితం ఎమ్మార్పీఎస్ ను స్థాపించి అణగారిన పేదల కోసం, వికలాంగుల కోసం, మహిళల కోసం, విద్యార్థుల కోసం రాష్ట్రంలో, దేశంలో అనేక ఉద్యమాలను నిర్మించిన నాయకుడు పద్మశ్రీ మంద కృష్ణ మాదిగ అన్నారు.మాదిగలకే కాకుండా అన్ని వర్గాల పేద ప్రజల సమస్యలపై ముందుండే నాయకుడ న్నారు.ఈ కార్యక్రమంలో ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా అధ్యక్షులు గోరేఖ శంకర్, ఎంఎస్పి నిర్మల్ జిల్లా అధ్య క్షులు అంబేకార్, సాయిచంద్ మాదిగ నిర్మల్ జిల్లా అడక్ కమిటీ గణపతి, గైక్వాడ్ నాగోబా,గైక్వాడ్ రాధాబాయి తోపాటు తదితరులు పాల్గొన్నారు.

## చేనేత కార్మికుల పారిశ్రామిక సహకార సంఘం అధ్యక్షుడిగా గండూరి రమేష్

-చేనేత కార్మిక పారిశ్రామిక సహకార సంఘం బలోపేతానికి కృషి చేస్తా



తెలంగాణ పత్రిక, సూర్యాపేట ,జులై 7

సూర్యాపేట చేనేత కార్మికుల పారిశ్రామిక సహకార సంఘం బలోపేతానికి సభ్యులందరినీ కలుపుకొని కృషి చేస్తానని చేనేత కార్మికుల పారిశ్రామిక సహకార సంఘం అధ్యక్షుడు గండూరి రమేష్ అన్నారు. ఇటీవల జరిగిన సూర్యపేట చేనేత కార్మికుల పారిశ్రామిక సహకార సంఘం డైరెక్టర్లు మంగళవారం కార్యాలయంలో సమావేశమై నూతన కమిటీని ఎన్నుకున్నారు. అధ్యక్షులుగా గండూరి రమేష్, ఉపాధ్యక్షులుగా చిలివేరు నరసింహారావు, కార్యదర్శిగా భీమనపల్లి వెంకటేశ్వర్లు, కోశాధికారిగా ముషం హరిప్రసాద్ లు ఎన్నికైనట్లు ఎన్నికల అధికారి షేక్ బాజీ తెలిపారు. అనంతరం డైరెక్టర్ల సమక్షంలో నూతన అధ్యక్షుడిగా గండూరి రమేష్ బాధ్యతలు స్వీకరించి మాట్లాడుతూ చేనేత కార్మికుల పారిశ్రామిక సహకార సంఘం బలోపేతానికి శక్తి వంచన లేకుండా కృషి చేస్తామన్నారు. తమ ఎన్నికకు సహకరించిన సభ్యులకు, డైరెక్టర్లకు కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో నూతన డైరెక్టర్లు ముషం యాదమ్మ, విడం నీరజ, పెద్ది శ్రీనివాస్, యాలగందుల లక్ష్మయ్య, యాలగందుల సాయి నేతతో పాటు సంఘ నాయకులు కడారి బిక్షం, బాల్నే మల్లయ్య, యాలగందుల సుదర్శన్, దూలం నగేష్, ఎస్.రాములు, తదితరులు ఉన్నారు.

# మారుమూల ప్రాంతాల ప్రజలకు 24 గంటల వైద్యసేవలు అందుబాటులో ఉండాలి

-వన మహోత్సవంలో విరివిగా మొక్కలు నాటాలి
-ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు అన్ని సౌకర్యాలు కల్పించాలి
-పెంబి మండలంలో ఆకస్మిక తనిఖీల్లో జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా ఆదేశాలు





నిర్మల్ జిల్లా ప్రతినిధి జులై 07 (తెలంగాణ పత్రిక)

మారుమూల ప్రాంతాల ప్రజలకు ప్రభుత్వ ఆసుపత్రుల్లో 24 గంటల పాటు నాణ్యమైన వైద్యసేవలు అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా అధికారులను ఆదేశించారు. మంగళవారం పెంబి మండలంలో ఆకస్మికంగా పర్యటించిన ఆయన ఆరోగ్య కేంద్రం, పాఠశాల, కేజీబీవీ, గ్రామపంచాయతీ కార్యాలయాలను తనిఖీ చేసి పలు సూచనలు చేశారు. ముందుగా మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించిన కలెక్టర్, ఓపీ విభాగం, మందుల నిల్వ గది, ఇతర విభాగాలను పరిశీలించారు. అవసరమైన మందులు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంచాలని, రోజువారీ ఓపీ నమోదు, వైద్యులు, సిబ్బంది హాజరు వివరాలను పరిశీలించి అన్ని రికార్డులను పకడ్బందీగా నిర్వహించాలని సూచించారు. వర్షాకాలంలో కాలానుగుణ వ్యాధులు, పాముకాటు కేసులు పెరిగే అవకాశమున్నందున వైద్యులు అప్రమత్తంగా ఉండాలని చెప్పారు. ఆసుపత్రికి వచ్చే రోగులకు తాగునీరు, కూర్చునే సౌకర్యాలు కల్పించాలని ఆదేశించారు. మండలంలోని ఆరోగ్య ఉపకేంద్రాల పనితీరుపై అధికారులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం జెడ్పీహెచ్ఎస్ పాఠశాలను సందర్శించిన కలెక్టర్, వన మహోత్సవంలో భాగంగా మొక్క నాటి, వాటి సంరక్షణపై ప్రత్యేక దృష్టి పెట్టాలని సూచించారు. పదో తరగతి విద్యార్థులతో ముచ్చటిస్తూ చదువులో ప్రతిభ కనబర్చాలని, ప్రతిరోజూ తప్పనిసరిగా పాఠశాలకు హాజరుకావాలని సూచించారు. బడికి రాని విద్యార్థులను గుర్తించి తిరిగి పాఠశాలకు వచ్చేలా చర్యలు తీసుకోవాలని ఉపాధ్యాయులను ఆదేశించారు. మందపల్లి గ్రామపంచాయతీ కార్యాలయంలో ప్రత్యేక ఓటరు జాబితా సవరణ (ఎస్ఐఆర్) ప్రక్రియను పరిశీలించిన కలెక్టర్, ఎన్యుమరేషన్ ఫారాల ఆన్‌లైన్ నమోదు వేగవంతం చేసి గడువులోగా పూర్తి చేయాలని సూచించారు. అలాగే గ్రామంలోని కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయం (కేజీబీవీ)ను తనిఖీ చేసి విద్యార్థులు, ఉపాధ్యాయుల హాజరు వివరాలను తెలుసుకున్నారు. విద్యార్థులకు అవసరమైన అన్ని సౌకర్యాలు కల్పించాలని అధికారులను ఆదేశించారు. పదో తరగతి విద్యార్థులతో మాట్లాడి పాఠ్యాంశాలపై ప్రశ్నలు అడిగారు. సరైన సమాధానాలు చెప్పిన విద్యార్థులను అభినందించి, క్రమశిక్షణతో చదివి ఉత్తమ ఫలితాలు సాధించాలని ప్రోత్సహించారు. ఈ పర్యటనలో జిల్లా వైద్యారోగ్య శాఖ అధికారి రాజేందర్, జిల్లా విద్యాశాఖ అధికారి భోజన్న, తహసీల్దార్ లక్ష్మణ్, ఎంఈఓ రామ్‌చందర్, ఎఫ్ఆర్ఓ కల్పనాదేవి, సంబంధిత శాఖల అధికారులు, ఉపాధ్యాయులు, సిబ్బంది పాల్గొన్నారు.

# యువత సామాజిక చైతన్యంతో ఉద్యమాల్లో పాల్గొనాలి

-ఎమ్మార్పీఎస్ నాయకులు
-నంగునూరులోఎమ్మార్పీఎస్ ఆవిర్భావ వేడుకలు




నంగునూరు, జూలై 7 (తెలంగాణ పత్రిక):

యువత సామాజిక చైతన్యంతో ఉద్యమాల్లో చురుకుగా పాల్గొని డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ ఆశయాల సాధనకు కృషి చేయాలని ఎమ్మార్పీఎస్ నాయకులు పిలుపునిచ్చారు. సిద్ధిపేట జిల్లా నంగునూరు మండల కేంద్రంలో మంగళవారం మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి(ఎమ్మార్పీఎస్) 32వ ఆవిర్భావ దినోత్సవాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మార్పీఎస్ జెండాను ఆవిష్కరించారు. సంస్థ ఆశయాలను తెలిపేవిధంగా నాయకులు, కార్యకర్తలు నినాదాలతో కార్యక్రమాన్ని ఉత్సాహంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మార్పీఎస్, ఎంఎస్పీ మండల అధ్యక్షుడు దేవులపల్లి బాలరాజు, మండల ఇన్‌చార్జి ఆరేపల్లి కనకయ్య, మాజీ జిల్లా ప్రధాన కార్యదర్శి ఆరేపల్లి రాజయ్య, ఎంఎస్పీ మండల అధికార ప్రతినిధి దేవులపల్లి శంకర్, ఎమ్మార్పీఎస్ అధికార ప్రతినిధి పల్నాటి రాజు, గ్రామ శాఖ అధ్యక్షుడు పాపిగారి నరేశ్ మాట్లాడుతూ..... మాదిగల హక్కుల పరిరక్షణ, సామాజిక న్యాయం, ఎస్సీ వర్గీకరణ సాధనే లక్ష్యంగా ఎమ్మార్పీఎస్ మూడు దశాబ్దాలకు పైగా నిరంతర ఉద్యమం కొనసాగిస్తోందని పేర్కొన్నారు. సమాజంలో సమానత్వం, న్యాయం నెలకొల్పేందుకు ఎమ్మార్పీఎస్ ఎల్లప్పుడూ పోరాట పంథాలోనే ముందుకు సాగుతుందని స్పష్టం చేశారు. అనంతరం సంస్థ అభివృద్ధికి విశేషంగా సేవలందించిన నాయకులను అభినందించి సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు దేవులపల్లి కోమన్న, పాపిగారి బాలరాజు, పెర్మని యాదయ్య, దేవులపల్లి ఐలయ్య, దేవులపల్లి రమేశ్, దేవులపల్లి శ్రీకాంత్, దేవులపల్లి సురేశ్, మండలంలోని పలు గ్రామాల నాయకులు, కార్యకర్తలు, మాదిగ సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ భూములకు ఫెన్సింగ్ వేయించండి

- కొండపాక, కొమురవెల్లి, చిన్నకోడూరు మండలాల తహశీల్దార్లను ఆదేశించిన జిల్లా కలెక్టర్



సిద్దిపేట జిల్లా ప్రతినిధి , జూలై 07 (తెలంగాణ పత్రిక):

ప్రభుత్వ భూములను ఆక్రమణలకు గురికాకుండా, వాటికి సర్వే నిర్వహించి హద్దులు పెట్టి, చుట్టూ ఫెన్సింగ్ వేసుకోవాలని జిల్లా కలెక్టర్ కె. హైమావతి తహసిల్దార్ లను ఆదేశించారు. మంగళవారం కొండపాక మండలం విశ్వనాథ్ పల్లి గ్రామంలోని డబుల్ బెడ్ రూమ్ లకు ముందు భాగంలో, చిన్నకోడూరు మండలం ఇబ్రహీం నగర్ గ్రామంలోని డంపింగ్ యార్డ్ వద్ద, కొమురవెల్లి మండలంలో రాజీవ్ రహదారి అతి సమీపాన కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయం వెనకభాగంలోని ప్రభుత్వ స్థలాలను జిల్లా కలెక్టర్ క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లా లో అన్ని మండలాల్లో ప్రభుత్వ స్థలాల రికార్డు లను పరిశీలించి వాటిని క్షేత్రస్థాయిలో పరిశీలించాలి. ఆ ప్రాంతంలో ప్రభుత్వం స్థలం ఎంత, ఎంత ఆక్రమణకు గురైన పూర్తి సమాచారాన్ని సేకరించాలని తెలిపారు. ప్రభుత్వ భూమి చుట్టూ పకడ్బందీగా సర్వే నిర్వహించి హద్దులు పెట్టుకుని చుట్టూ ఫెన్సింగ్ వెయ్యాలని తహసీల్దారులను ఆదేశించారు. ప్రభుత్వానికి చెందిన భూమిని లేదా స్థలాన్ని అనుమతి లేకుండా ఆక్రమించడం చట్టవిరుద్ధం. ప్రభుత్వ స్థలాలు అన్యాక్రాంతం గురి కాకుండా, అక్రమంగా కబ్జా చేసిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకొని కఠినంగా శిక్షించాలని తహశీల్దార్లను ఆదేశించారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రజల సంక్షేమం కోసం ఏ పథకం ప్రవేశపెట్టిన దానికి సంబంధించిన భవన నిర్మాణాలకు స్థలం కొరత చాలా ఉందని, ప్రభుత్వ స్థలాలను కాపాడుకోవడం ఎంతో ముఖ్యమని తెలిపారు. కలెక్టర్ వెంట ఆయా మండల తహసిల్దార్లు, సర్వేయర్స్ తదితరులు ఉన్నారు.

# ఎమ్మార్పీఎస్ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా జెండా ఆవిష్కరణ



మునగాల - ప్రతినిధి, జూలై 7, తెలంగాణ పత్రిక

ఎమ్మార్పీఎస్ 32 వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా మంగళవారం మండల అధ్యక్షుడు గుడిపాటి కనకయ్య మాదిగ జెండా ఆవిష్కరించి ఉద్యమ స్ఫూర్తిని స్మరించుకున్నారు. ఒక జాతి ఎదుర్కొంటున్న అవమానాలు, అన్యాయాలు, వివక్షను మూడు దశాబ్దాల క్రితమే గుర్తించి, వాటి నిర్మూలన కోసం తన జీవితాన్నే అంకితం చేస్తూ పద్మశ్రీ మందకృష్ణ మాదిగ ను స్థాపించారు. ఒకే వర్గానికే పరిమితం కాకుండా, సమాజంలో ఎక్కడ అన్యాయం జరిగినా ప్రశ్నిస్తూ, సామాజిక న్యాయం కోసం నిరంతరం పోరాడిన నాయకుడిగా ఆయన చరిత్రలో నిలిచారు. ఎన్ని అవమానాలు ఎదురైనా, ఎన్ని అవరోధాలు వచ్చినా, చెక్కుచెదరని సంకల్పంతో ఉద్యమాన్ని ముందుకు నడిపి అనుకున్న లక్ష్య సాధన కోసం నిరంతరం శ్రమించారు. భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ జయంతి రోజునే ఎమ్మార్పీఎస్ ఆవిర్భవించడం ఉద్యమ చరిత్రలో గర్వకారణం. ఒక జాతికి జరుగుతున్న అన్యాయాలపై ప్రారంభమైన ఎమ్మార్పీఎస్ ఉద్యమం, అనంతరం అనేక అణగారిన వర్గాల హక్కుల సాధనకు కూడా కీలక వేదికగా నిలిచింది. ఆరోగ్యశ్రీ, వికలాంగుల సంక్షేమం, ఒంటరి మహిళల సమస్యలు, సామాజిక న్యాయం వంటి అనేక ప్రజా సమస్యలపై పోరాడి విజయాలు సాధించిన ఉద్యమ చరిత్ర ఎమ్మార్పీఎస్ సొంతం. ప్రతి తరంలో సమాజంలో జరుగుతున్న అన్యాయాలను ఎదుర్కొని ప్రజల హక్కుల కోసం నిలబడే నాయకుడు జన్మిస్తాడనేది చరిత్ర చెబుతోంది. ఆనాడు ఎస్సీ, ఎస్టీ, బీసీల హక్కుల సాధనలో డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ పోషించిన పాత్ర ఎంత గొప్పదో, ఈ తరం సామాజిక న్యాయ పోరాటంలో పద్మశ్రీ మందకృష్ణ మాదిగ పోషిస్తున్న పాత్ర కూడా అంతే కీలకమని చెప్పాలి. ఎమ్మార్పీఎస్ ఉద్యమం సామాజిక న్యాయం, సమానత్వం, ఆత్మగౌరవం కోసం ప్రారంభమైన పోరాటం. ఆ ఉద్యమ స్ఫూర్తి భావితరాలకు మార్గదర్శకంగా నిలవాలని ఆకాంక్షిస్తూ 32వ ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు. ఈ కార్యక్రమంలో మండల ఇంచార్జ్ కొత్తపెల్లి అంజయ్య మాదిగ ఎమ్మెస్ వి మండల అధ్యక్షుడు లంజపల్లి శ్రీను మాదిగ. ఎమ్మార్పీఎస్ కార్యకర్తలు పాల్గొన్నారు.

# స్వార్ధ ప్రయోజనాల కోసమే కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మాణం

-ఎండాకాలంలో నిర్మాణం చేస్తే వాన కాలంలో కూలిపోయే ప్రాజెక్టులు బిఆర్ఎస్ కట్టినవి.
-రాష్ట్రంలో ఉన్న ప్రాజెక్టులన్ని కాంగ్రెస్ హయాంలోనివే.
-ప్రభుత్వ విప్, పెద్దపల్లి శాసనసభ్యులు చింతకుంట విజయరమణ రావు

పెద్దపల్లి, ప్రతినిధి జూలై 7 ( తెలంగాణ పత్రిక )



పెద్దపల్లి జిల్లా కేంద్రంలోని నందన గార్డెన్స్ లో ప్రభుత్వ విప్, పెద్దపల్లి ఎమ్మెల్యే చింత కుంట విజయరమణ రావు స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలిసి మీడియా సమావేశం నిర్వహించారు.ఈసమావేశంలో ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే విజయరమణ రావు మాట్లాడుతూ. గత నాలుగు రోజులుగా బిఆర్ఎస్ నాయకులు కాళేశ్వరం ప్రాజెక్టు మేడిగడ్డ, అన్నారం, సుందిళ్ల, ప్రాజెక్టులపై రైతులకు ప్రజలకు విష ప్రచారాన్ని చేరవేస్తున్నారని అవి ఎవరి ప్రయోజనాల కోసం చేస్తున్నారో ప్రజలకు, రైతులకు తెలుసని అన్నారు. రైతన్ననికి అవసరమైన నీరు అందించేందుకు పైపుల ద్వారా ఎత్తిపోసే అవసరం లేకుండానే తుమ్మడి హైట్టిని ఆనాడు కాంగ్రెస్ ప్రభుత్వ హయంలో ముఖ్యమంత్రి వైయస్ రాజశేఖర్ రెడ్డి తూమ్మిడి ఎట్టి నుండి ఎల్లంపల్లి కి నీరును తీసుకువచ్చే విధంగా రూపకల్పన చేపట్టారని తెలిపారు. బి ఆర్ ఎస్ ప్రభుత్వం ఒక లక్ష కోట్ల రూపాయలతో ప్రజా ధనాన్ని వెచ్చించి కాళేశ్వరం ప్రాజెక్ట్ తమ స్వార్ధ ప్రయోజనాల కోసం వారి కుటుంబ ప్రయోజనాల కోసం నిర్మాణం చేపట్టారని అన్నారు. ప్రపంచంలో ఎక్కడ లేని విధంగా నీళ్లను కింది నుండి పైకి ఎత్తిపోసే ప్రాజెక్ట్ కెసిఆర్ ఇంజనీర్ అవతారం ఎత్తి నిర్మించారని ఆ ప్రాజెక్టు నాలుగు నుండి ఐదు సంవత్సరాల కాలంలో ఒక సంవత్సరానికి 180 టీఎంసీల చొప్పున నీళ్ళు ఎత్తి పోసారని అబదప్పు మాటలు చెప్పి పబ్బం గడిపారు. అలా అయితే ఐదు సంవత్సరాల కాలంలో 900 టీఎంసీల నీరును పోయాల్సి ఉండగా 74.5 టిఎంసిల నీళ్లను మూడు ప్రాంతాలు మేడిగడ్డ, అన్నారం, సుందిళ్ల లిఫ్ట్ ల ద్వారా ఎల్లంపల్లికి పంపిణీ చేసి ఎల్లంపల్లి లో ఉన్న 40 టీఎంసీల నీరును కలుపుకొని కేవలం 114 టీఎంసీల నీళ్లను ఐదు సంవత్సరాలలో ఎత్తిపోసారని విమర్శించారు. కాళేశ్వరం ప్రాజెక్ట్ తెలంగాణ మానస పుత్రిక అని, ప్రపంచంలో ఎనిమిదో వింత అని సొంత బస్సులలో రైతులను, ప్రజలను తరలించి టూరిజం ప్రాజెక్టుగా చూపించారని ఎద్దేవా చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారం చేపట్టినప్పటి నుండి ఎస్సారెస్పీ ఎల్లంపల్లి వరద కాలువల ద్వారా ఈ రాష్ట్ర రైతాంగానికి కాళేశ్వరం తో సంబంధం లేకుండా గతంలో ఎన్నడు లేని విధంగా 83 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని రైతంగం పండించేందుకు నీరును అందించడం జరిగిందన్నారు. పీవీ నరసింహా రావు దేశ ప్రధానిగా ఉన్న సమయంలో 200 కోట్లతో వరద కాలువలకు శంకుస్థాపన చేపట్టారని అప్పటి ముఖ్యమంత్రి వైయస్ రాజశేఖర్ రెడ్డి వరద కాలువలను పూర్తి చేసి ఎస్సారెస్పీ ద్వారా రెండు డ్యాములు నింపారని తెలిపారు. తుమ్మిడి ఎట్టి దగ్గర ప్రాజెక్టు నిర్మాణానికి వైయస్ రాజశేఖర్ రెడ్డి మహారాష్ట్ర ప్రభుత్వాన్ని ఒప్పించి ఐదున్నర కోట్ల రూపాయలను కాంగ్రెస్ ప్రభుత్వం ఖర్చు పెట్టి వరద కాలువల నిర్మాణం చేపట్టిందని 182 కిలోమీటర్ల పైన కాలువల నిర్మాణం పూర్తయిందని వివరించారు. ఈ ప్రాజెక్టును పూర్తి చేసేందుకు కేంద్ర ప్రభుత్వాన్ని ఒప్పించేందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఉత్తమ్ కుమార్ రెడ్డిలు లేఖ ఇచ్చారని వివరించారు. మీ పాలనలో ఎండాకాలంలో ప్రాజెక్టులు మొదలుపెడితే వానకాలంలో కూలిపోయే పరిస్థితిలో నెలకొన్నాయని దానికి నిదర్శనమే కాళేశ్వరం ప్రాజెక్టు అని వివరించారు. హుస్సేమియా వాగులపై నిర్మాణం చేసిన చెక్ డ్యాముల సైతం కూలిపోయాయి పేర్కొన్నారు. కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మాణం చేపడుతున్న సమయంలో కాళేశ్వరం ప్రాజెక్టు అక్రమాలను బయట పెడుతుంటే అప్పటి మంథని ఎమ్మెల్యే శ్రీధర్ బాబు ని అడ్డుకున్న చరిత్ర బిఆర్ఎస్ పార్టీ వారిదని వివరించారు. కాళేశ్వరం ప్రాజెక్టు ద్వారా పెద్దపల్లి, ధర్మారం, మంథని ప్రాంతాలకు నీళు ఇచ్చిన పాపాన పోలేదన్నారు. ఈ రాష్ట్రంలో ఉన్న ప్రాజెక్టులన్ని నాగార్జునసాగర్, పులిచింతల, హుస్సేన్ సాగర్, శ్రీశైలం, ఎస్సారెస్పీ, ఎల్లంపల్లి, మిడ్ మానేరు లోయర్ మానేరు ఏకశిలా, ప్రాజెక్టులను కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో నిర్మాణమయ్యాయని ఇప్పటివరకు చెక్కుచెదరకుండా ఉన్నాయని తెలిపారు. బిఆర్ఎస్ ప్రభుత్వ హయంలో మా ప్రాంతాల నుండి నీళ్లు తీసుకుపోయి మీరు ఈ ప్రాంతంలో వాడుకున్నదీ నిజం కాదా అని ప్రశ్నించారు. పెద్దపల్లి టేలెంట్ ప్రాంతం పూర్తిగా బిఆర్ఎస్ ప్రభుత్వం హయంలో ఎండిపోయిందని ఎద్దేవా చేశారు. అబద్దాలను ప్రజలకు చెప్పడం మానేసి అవసరమైన సలహాలు సూచనలు అందించాలే తప్ప మోసపు మాటలు చెప్పడం మానుకోవాలని అన్నారు. హరీష్ రావు కాళేశ్వరం ప్రాజెక్టు ద్వారా ఈ ప్రాంతం సశ్యామలమవుతుందని అబద్ధపు మాటలు చెప్పారే తప్పా ఈ ప్రాంతానికి నీరు అందించిన దాఖలాలు లేవన్నారు. ఈ కార్యక్రమంలో పెద్దపల్లి మున్సిపల్ చైర్మన్, వ్యవసాయ మార్కెట్ చైర్మన్లు పట్టణ కౌన్సిలర్లు, పలు గ్రామాల సర్పంచ్లు ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# శిథిలావస్థలో ఉన్న యునాని వైద్యశాలకు నూతన భవనం ఏర్పాటు చేయాలి

-సీపీఎం రాష్ట్ర కమిటీ సభ్యులు ముదిరెడ్డి సుధాకర్ రెడ్డి.

మాడుగులపల్లి// నల్గొండ//జూలై 7:(తెలంగాణ పత్రిక):-





మాడ్గులపల్లి మండల కేంద్రంలో శిథిలావస్థలో ఉన్న ప్రభుత్వ యునాని వైద్యశాలను నూతన భవనంలో ఏర్పాటు చేయాలని సీపీఎం రాష్ట్ర కమిటీ సభ్యులు ముదిరెడ్డి సుధాకర్ రెడ్డి కోరారు. మంగళవారం మండల కేంద్రంలో గల ప్రభుత్వ పాఠశాలలను మరియు యునాని వైద్యశాలను సీపీఎం మండల నాయకులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆయుష్మాన్ భారత్ పథకంలో భాగంగా హోమియోపతి వైద్య విధానంలో రోగులను గుర్తించి వారికి హోమియోపతి ప్రకారం ఆమోదించబడి ఇండియన్ మెడికల్ అసోసియేషన్ చేత గుర్తించబడిన మందులను అందజేస్తున్న ఆసుపత్రి పరిస్థితి అధ్వాన్నంగా ఉందన్నారు. ఎక్కడికక్కడ పెచ్చులూడిపోయి సరైనటువంటి గదులు, మరియు కరెంటు సదుపాయం కూడా లేక శిథిలావస్థలో ఉండి ఎప్పుడు కూలిపోతుందో కూడా తెలియని పరిస్థితిలో ఉండడం చాలా దారుణమైన విషయం అన్నారు. కావున తక్షణమే యునాని వైద్యశాలకు నూతన భవనం ఏర్పాటు చేయాలని కోరారు. అదేవిధంగా ప్రభుత్వ పాఠశాలలో ప్రైమరి పాఠశాలకు 1-5 వ తరగతి వరకు కేవలం ఒకటే గది ఉండడం వలన విద్యార్థులు, ఉపాధ్యాయులు తీవ్ర ఇబ్బంది పడుతున్నారన్నారు. ప్రస్తుతం ప్రీ ప్రైమరీ విద్యా విధానం కూడా అందుబాటులోకి వస్తున్నందున వెంటనే అన్ని తరగతులకు సరిపడా గదులను మరియు టీచర్లను ఏర్పాటు చేయాలన్నారు. నూతన గదుల ఏర్పాటుకు మండల కేంద్రంలో ఉన్న టోల్ ప్లాజా వారు సహకరిస్తామని చెప్పి షెడ్డు వేసి చుట్టూ గోడలు కట్టకపోవడం వలన అసంపూర్తిగా మిగిలిపోయిందన్నారు. ఈ విషయం గురించి వెంటనే టోల్ గేట్ యాజామాన్యాన్ని కలిసి గదుల నిర్మాణం త్వరగా పూర్తి చేయాలని కోరారు. వారి వెంట సీపీఎం మండల కార్యదర్శి రొండి శ్రినివాస్, మండల కమిటీ సభ్యులు పుల్లెంల శ్రీకర్, పతాని శ్రీను, రైతు సంఘం మండల కార్యదర్శి దేవిరెడ్డి మల్లా రెడ్డి, మాడ్గులపల్లి 7వార్డు మెంబర్ గవ్వ రవీంద్ర రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# కులం పేరుతో దూషించిన వ్యక్తిపై కఠిన చర్యలు తీసుకోవాలి: మడిపెల్లి లక్ష్మయ్య

పెద్దపల్లి , ప్రతినిధి జూలై 7 ( తెలంగాణ పత్రిక )




కులం పేరుతో దూషించి, ప్రాణహాని కలిగించేలా బెదిరించిన వ్యక్తిపై ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ చట్టం కింద కఠిన చర్యలు తీసుకుని తనకు న్యాయం చేయాలని పాలకుర్తి మండలం రాణపూర్ గ్రామానికి చెందిన మడిపెల్లి లక్ష్మయ్య డిమాండ్ చేశారు. మంగళవారం జిల్లా కేంద్రంలోని ప్రెస్ క్లబ్‌లో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. లక్ష్మయ్య కథనం ప్రకారం, తనకు చెందిన వ్యవసాయ భూమి మీదుగా రోడ్డు నిర్మాణం చేపడుతూ, తన అనుమతి లేకుండానే భూమిలోని మట్టిని తొలగించారని తెలిపారు. అంతేకాకుండా, తన తండ్రి మృతదేహాన్ని ఖననం చేసిన స్థలాన్ని కూడా తవ్వి, అక్కడి అవశేషాలను పక్కకు పడేశారని ఆరోపించారు. ఈ విషయంపై ప్రశ్నించేందుకు వెళ్లిన సమయంలో రెడ్డి సామాజిక వర్గానికి చెందిన బయ్యపు మనోహర్ రెడ్డి తనను ఎస్సీ కులం పేరుతో దూషించడంతో పాటు అసభ్య పదజాలంతో అవమానించి, "చంపేస్తాను" అంటూ బెదిరించాడని పేర్కొన్నారు. అంతేకాకుండా, "రోడ్డు వేయడానికి కలెక్టర్ అనుమతి ఇచ్చారు. నువ్వు అడిగే హక్కు లేదు. దళితుడివి కాబట్టి బతికి పోయావు, బీసీ కులానికి చెందినవాడివైతే ఇప్పుడే చంపేసేవాడిని" అంటూ తన అనుచరుల సమక్షంలో బెదిరించాడని లక్ష్మయ్య ఆరోపించారు. ఈ ఘటనను బాలగాని కుమార్, సంగెం నర్సయ్య, కోండ్ర శంకర్ తదితరులు ప్రత్యక్షంగా చూశారని తెలిపారు. ఘటనపై సంబంధిత పోలీసు అధికారులకు ఫిర్యాదు చేసినప్పటికీ ఇప్పటివరకు ఎలాంటి చర్యలు తీసుకోలేదని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. బయ్యపు మనోహర్ రెడ్డి వల్ల తనకు, తన కుటుంబ సభ్యులకు ప్రాణహాని ఉందని పేర్కొన్న లక్ష్మయ్య, తనపై కులం పేరుతో దూషించి, బెదిరింపులకు పాల్పడిన వ్యక్తిపై ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ చట్టంతో పాటు ఇతర సంబంధిత చట్టాల ప్రకారం కేసు నమోదు చేసి, కఠిన చర్యలు తీసుకోవాలని పోలీసు ఉన్నతాధికారులను కోరారు.

## వాజేడు మండలం కేంద్రంలో ఎమ్మార్పియస్ అభిర్భావ దినోత్సవం, సందర్భంగా,, జెండా ఎగరవేసిన. , గుగ్గిళ్ల నరేంద్ర మాదిగ

వాజేడు తెలంగాణ పత్రిక 07,జులై



న పద్మశ్రీ మందా కిష్ణ మాదిగ, అన్న ఆదేశాల మేరకు,ఈరోజు, వాజేడు.మండలకేద్రంలో, ఎమ్మార్పియస్ 32,సం "రాల, వారికోస్తావా, సందర్భంగా, గుగ్గిళ్ల నరేంద్ర మాదిగ, పాల్గొని, ఎమ్మార్పియస్, జెండా నూ, ఆవిష్కరించారు, అనంతరం, ఆయన మాట్లాడుతూ, ఎమ్మార్పియస్ వ్యవస్థపక అధ్యక్షుడు, పద్మశ్రీమందా కిష్ణ మాదిగ, ఎమ్మార్పియస్ పోరాటం చేస్తూనే, సామజిక, పోరాటాలు, చేసి, ఈరోజు, పేద భదుగు బలహీన, వర్గాల ప్రజల కు,ఆరోగ్యం శ్రీ,మరియు, వికలాగుల పెన్షన్, వృద్దుల. వితం తుల పెన్షన్, ఇకా చాలా సామాజిక, క్యార్యాక్రామాలు, ఎన్నో చేశారు, మందా కిష్ణ మాదిగ, అన్న న, కేద్రం గుర్తించి, పద్మశ్రీ హవార్డు, భారత రాష్ట్ర పతి,చేతులమీద గా,అందించారు, తెలిపారు, ఈ కార్యక్రమం లో, వెంకటాపురం, మండల అధ్యక్షుడు, యాసం రమేష్ మాదిగ, చెన్నం, అధిబాబు,మాదిగ, చెన్నాం, శివ మాదిగ, గుగ్గిళ్ల అనంద్ మాదిగ,చెన్నం అనిల్ మాదిగ, విద్యార్థుల పాల్గొన్నారు,

## సామాజిక న్యాయానికి కాంగ్రెస్ కట్టుబడి ఉంది

-ఆంక్షారెడ్డి, డీ సీ సీ అధ్యక్షురాలు
-నంగునూరు మండల కాంగ్రెస్ ఎస్సీ సెల్ అధ్యక్షుడిగా రాగుల కృష్ణ నియామకం



నంగునూరు, జూలై 7(తెలంగాణ పత్రిక):

సామాజిక న్యాయానికి, దళితులు, బడుగు బలహీన వర్గాల సంక్షేమానికి కట్టుబడి కాంగ్రెస్ పార్టీ పని చేస్తోందని డీసీసీ అధ్యక్షురాలు ఆంక్షారెడ్డి పేర్కొన్నారు. సిద్దిపేట జిల్లా నంగునూరు మండల కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ అధ్యక్షుడిగా రాగుల కృష్ణ నియమితులయ్యారు. ఈ మేరకు మంగళవారం జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షురాలు ఆంక్షారెడ్డి, కాంగ్రెస్ ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షుడు కరుణాకర్ సిద్ధిపేటలో జరిగిన సమావేశంలో రాగుల కృష్ణకు నియామక పత్రాన్ని అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ డీసీసీ అధ్యక్షురాలు ఆంక్షారెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ సిద్ధాంతాలను గ్రామ స్థాయికి తీసుకెళ్లి పార్టీని మరింత బలోపేతం చేయాల్సిన బాధ్యత నాయకులు, కార్యకర్తలపై ఉందన్నారు. కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షుడు కరుణాకర్ మాట్లాడుతూ నంగునూరు మండలంలోని దళితులను కాంగ్రెస్ పార్టీ వైపు మరింతగా సమీకరించేందుకు రాగుల కృష్ణ కృషి చేయాలని ఆకాంక్షించారు. నంగునూరు మండల కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ నూతన అధ్యక్షునిగా నియమితులైన రాగుల కృష్ణ మాట్లాడుతూ తనపై విశ్వాసం ఉంచి బాధ్యతలు అప్పగించిన కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకత్వానికి కృతజ్ఞతలు తెలిపారు. కాంగ్రెస్ పార్టీ ఆశయాలను ప్రజల్లోకి తీసుకెళ్లడంతో పాటు దళితుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానన్నారు. మండలంలోని ప్రతి గ్రామంలో ఎస్సీ సెల్‌ను బలోపేతం చేసి, దళిత యువతను పార్టీతో అనుసంధానం చేస్తానని చెప్పారు. ప్రజలకు అందుబాటులో ఉంటూ పార్టీ బలోపేతంతో పాటు సామాజిక సేవా కార్యక్రమాలకు ప్రాధాన్యత ఇస్తానని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో ఎస్సీ సెల్ జిల్లా మాజీ ఉపాధ్యక్షుడు రాగుల కనకయ్య, ఎం. యాదగిరి, మండల కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, పార్టీ శ్రేణులు పాల్గొని రాగుల కృష్ణకు శుభాకాంక్షలు తెలియజేశారు.

తెలంగాణ పత్రిక
GENERAL NEWS

## మూలసాల గ్రామంలో విషాదం.కారోబార్ మృతి

పెద్దపల్లి, ప్రతినిధి జూలై 7 ( తెలంగాణ పత్రిక )




మంచితనానికి మారుపేరుగా, ఎవరి మనసు నొప్పించని మంచి వ్యక్తిగా పేరొందిన పెద్దపల్లి మండలం మూలసాల గ్రామ కారోబార్ మామిడి కొమురయ్య కన్నుమూశారు.ఇటీవల రంగంపల్లి సమీపంలో జరిగిన రోడ్డు ప్రమాదంలో తీవ్ర గాయాలపాలైన ఆయనను హైదరాబాద్‌లోని ఓ ప్రైవేట్ ఆస్పత్రికి తరలించి చికిత్స అందించారు. అయితే చికిత్స పొందుతూ ఈరోజు ఉదయం తుదిశ్వాస విడిచారు. ఆయన మరణవార్తతో మూలసాల గ్రామంలో తీవ్ర విషాద ఛాయలు అలుముకున్నాయి. కుటుంబ సభ్యులు, బంధుమిత్రులు, గ్రామస్థులు తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేస్తూ ఆయనకు కన్నీటి నివాళులు అర్పిస్తున్నారు..

## శానిటేషన్ పనులను పరిశీలించిన మున్సిపల్ చైర్మన్ నూగిల్ల మల్లయ్య



పెద్దపల్లి, ప్రతినిధి జూలై 7 ( తెలంగాణ పత్రిక )

30,34 15 వ వార్డులనుమున్సిపల్ చైర్మన్ నూగిల్ల మల్లయ్య సందర్శించారు. అనంతరం కౌన్సిలర్లు మున్సిపల్ చైర్మన్ ని శాలువాతో ఘనంగా సన్మానించారు. తదుపరి భూతుబంగ్లా, ఫారన్ మజీద్ చందపల్లి ఎస్ఆర్ ఎస్పి కెనాల్ వద్ద శానిటేషన్ పనులను పరిశీలించారు ఈసందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ ఽ ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు సహకారంతో 30 ఽ 34 వ వార్డుల అభివృద్ధికి గాను 1.50 ఒక్కకోటి యాభై లక్షల రూపాయలు అలాగే 15వ వార్డ్ లో ( 3.33 కోట్ల రూపాయలతో వార్డులను అభివృద్ధి చేయడం జరుగుతుందని 34 వార్డులో చాల రోజుల నుండి నాలుగు గల్లీ లో మంచినీరు రావడం లేదని చైర్మన్ దృష్టికి తీసుకురాగా మూడు నాలుగు రోజుల్లో పైప్ లైన్ మరమ్మత్తులు పూర్తిచేసి ఇంటింటికి నల్లనీరు వచ్చే విధంగా చూడాలని సంబంధిత అధికారులను ఆదేశించారు అలాగే 15వ వార్డు చందపల్లి లో కాలువపైన జరుగుతున్న బిటీ రోడ్ పనులను పరిశీలించారు అనంతరం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న సర్ ప్రోగ్రాం కార్యక్రమంలో పాల్గొన్నారు ఈ కార్యక్రమంలో వార్డు కౌన్సిలర్లు ముక్బద బేగం షంషీర్ బేగ్,ఆశ్రఫ్, పెంజర్ల రాకేష్, జూనియర్ అసిస్టెంట్ రమాకాంత్,వార్డ్ ఆఫీసర్లు వసీమ్, సమీర్,సురేష్ సానిటరీ ఇన్స్పెక్టర్ పులిపాక రాజు,జవాన్ కర్ణాకర్,అనిల్,ఎలక్ట్రిషన్లు నరేష్,సత్యనారాయణ, శ్రీకాంత్,రసూల్ వాటర్ సప్లై సిబ్బంది సందీప్,ప్రశాంత్, ఆనంద్,రాజు మరియు మెప్మా ఆర్పీలు రమ, మహేశ్వరి,శ్రీలత తదితరులు పాల్గొన్నారు.

### జర్నలిస్టులకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణం కల్పించాలి

-10న రాష్ట్రవ్యాప్తంగా ఆర్టీసీ అధికారులకు వినతులు.

తెలంగాణ పత్రిక (జూలై 7)

రాష్ట్రవ్యాప్తంగా జర్నలిస్టులకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణ సదుపాయం కల్పించాలని కోరుతూ ఈనెల 10వ తేదీన జర్నలిస్టుల వినతులు అనే కార్యక్రమం చేపట్టనున్నట్లు తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్ (టీడబ్ల్యూజేఎఫ్) రాష్ట్ర అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు మామిడి సోమయ్య,తన్నీరు శ్రీనివాస్ లు తెలిపారు.రాష్ట్ర ప్రభుత్వం జర్నలిస్టులకు ఆర్టీసీ బస్ చార్జీల్లో 1/3 వంతు రాయితీ కల్పించినప్పటికి ఆర్టీసీ సంస్థ మాత్రం దాదాపు 50 శాతం చార్జీలు వసూలు చేస్తున్నారని, దీనివల్ల నిత్యం వార్తా సేకరణకు ఆర్టీసీ బస్సుల్లో ప్రయాణించే జర్నలిస్టులకు భారమవుతుందని అన్నారు.ప్రభుత్వం చాలా ఏళ్ళుగా జర్నలిస్టులకు ఆర్టీసీ బస్సుల్లో 1/3 రాయితీ పై ప్రయాణ సదుపాయం అమలు చేస్తుందని, అయితే ఇటీవల కాలంలో టోల్ ఫీజు,సర్వీస్ చార్జి పేరుతో మూడోవంతు చార్జీలను 50 శాతానికి పెంచారని తెలిపారు. రాష్ట్రంలో అనేక మంది జర్నలిస్టులు సరైన వేతనాలు లేకపోయినప్పటికి జర్నలిజం వృత్తిలో కొనసాగుతూ ప్రభుత్వానికి,ప్రజలకు,ఆర్టీసీ సంస్థకు సేవలందిస్తున్నారని, అటువంటి జర్నలిస్టులు వార్తల సేకరణ కోసం ఆర్టీసీ బస్సుల్లో ప్రయాణించాల్సి వస్తుందని, ఫలితంగా ఆర్టీసీ ప్రయాణ చార్జీల భారం విపరీతంగా పడుతుందని వారు ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్రవ్యాప్తంగా మహిళలకు ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యం కల్పించిన ప్రభుత్వం,ఆర్టీసీ సంస్థ,కొద్ది సంఖ్యలో ఉన్న జర్నలిస్టులకు ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పించకపోవడం బాధాకరమని అన్నారు. జర్నలిస్టులకు ఉచిత ప్రయాణ సదుపాయం కల్పించడం వల్ల ప్రభుత్వానికి, ఆర్టీసీ సంస్థకు పెద్ద ఆర్థిక భారమేమీ పడదని అన్నారు.రాష్ట్ర ప్రభుత్వం వెంటనే జర్నలిస్టులకు అన్ని ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణ సదుపాయం కల్పించాలని, అదేవిధంగా ఇతర రాష్ట్రాలకు వెళ్ళే తెలంగాణ ఆర్టీసీ బస్సుల్లో కూడా ఉచిత ప్రయాణ సదుపాయం కల్పించాలని వారు కోరారు.ఈ నెల 10వ తేదీన రాష్ట్ర రవాణాశాఖ మంత్రితో పాటు, ఆర్టీసీ వైస్ చైర్మన్,మేనేజింగ్ డైరెక్టర్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్లు, రీజినల్ మేనేజర్లు,డివిజనల్ మేనేజర్లు,డిపో మేనేజర్లకు వినతి పత్రాలు ఇవ్వనున్నట్లు తెలిపారు.

## దళితరత్న అవార్డు గ్రహీతలు సమాజ సేవలో ముందుండాలి

- దళితులకు ఏ కష్టం వచ్చినా అండగా ఉంటాం
- డాక్టర్ పెరుమాండ్ల రామకృష్ణ

ఆత్మకూరు, జూలై 7:( తెలంగాణ పత్రిక):





రాష్ట్ర ప్రభుత్వం ప్రవదానం చేసిన దళితరత్న అవార్డు గ్రహీతలు బరుపట్ల కిరిటి, దర్గారి శ్యామ్లను ఆత్మకూరు మండల కేంద్రంలో ఘనంగా సన్మానించారు. ముఖ్య అతిథిగా పాల్గొన్న సీనియర్ కాంగ్రెస్ నాయకుడు, మాదిగ హక్కుల దండోరా రాష్ట్ర గౌరవ అధ్యక్షుడు డాక్టర్ పెరుమాండ్ల రామకృష్ణ శాలువాలతో సత్కరించి అభినందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, దళితరత్న అవార్డు వ్యక్తిగత గౌరవమే కాకుండా సమాజం ఉంచిన విశ్వాసానికి ప్రతీక అని అన్నారు. అవార్డు గ్రహీతలు దళితుల హక్కుల పరిరక్షణ, సామాజిక న్యాయం కోసం మరింత బాధ్యతతో పనిచేయాలని పిలుపునిచ్చారు. దళితులు, ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీలపై ఎక్కడ అన్యాయం జరిగినా అండగా నిలుస్తామని స్పష్టం చేశారు. అవార్డు గ్రహీతలు సమాజానికి ఆదర్శంగా నిలిచి యువతకు మార్గదర్శకులుగా సేవలు కొనసాగించాలని కోరారు. ఈ సందర్భంగా ఎమ్మార్వో జగన్ మోహన్ రెడ్డి కూడా అవార్డు గ్రహీతలను అభినందించారు. కార్యక్రమంలో మంద రవి, రఘు, జలేందర్ రెడ్డి, సంగే మహేందర్, తనుగుల సందీప్, దర్గార్ శ్యామ్, పెరుమాండ్ల శ్రీనివాస్, మహిళా అవార్డు మెంబర్లు, తదితరులు పాల్గొన్నారు.

## ప్రతి ఇంట్లో నాలుగు రకాల చెత్త డబ్బాలు ఉపయోగించాలని సూచన









-పర్యావరణ పరిరక్షణలో విద్యార్థులు భాగస్వాములు కావాలని సూచన
-స్వచ్ఛ తెలంగాణపై విద్యార్థులకు అవగాహన
- తడి, పొడి సహా నాలుగు రకాల చెత్త వేరు చేయాలని సూచన
-పరిశుభ్రత ప్రతి ఒక్కరి బాధ్యత: ప్రధానోపాధ్యాయుడు సాంబయ్య
-వెల్దుర్తి పంచాయతీ కార్యదర్శి కృష్ణ

వెల్దుర్తిమండల ప్రతినిధి,జులై 07 (తెలంగాణ పత్రిక):

జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, వెల్దుర్తిలో స్వచ్ఛ తెలంగాణ కార్యక్రమంలో భాగంగా విద్యార్థులకు పరిశుభ్రత, చెత్త నిర్వహణపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని పాఠశాల ప్రధానోపాధ్యాయుడు సాంబయ్య, పంచాయతీ కార్యదర్శి కృష్ణ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా పంచాయతీ కార్యదర్శి కృష్ణ మాట్లాడుతూ, తడి చెత్త, పొడి చెత్త, శానిటరీ చెత్త, ప్రత్యేక జాగ్రత్త చెత్త అనే నాలుగు రకాల చెత్తను వేర్వేరుగా సేకరించాలని వివరించారు. ప్రతి ఇంటి వద్ద ఈ నాలుగు రకాల చెత్త డబ్బాలను ఉపయోగించి, ఏ చెత్తను ఆ చెత్త డబ్బాలోనే వేయడం ద్వారా పర్యావరణ కాలుష్యం తగ్గడంతో పాటు పారిశుద్ధ్య నిర్వహణ సులభతరం అవుతుందని తెలిపారు. ప్రధానోపాధ్యాయుడు సాంబయ్య మాట్లాడుతూ, తడి--పొడి చెత్తను తప్పనిసరిగా వేరు చేయాలని, సింగిల్ యూజ్ ప్లాస్టిక్ వినియోగాన్ని తగ్గించాలని సూచించారు. పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవడం ప్రతి ఒక్కరి సామాజిక బాధ్యత అని, పరిశుభ్రమైన వాతావరణం ఆరోగ్యకరమైన సమాజానికి పునాది అని విద్యార్థులకు వివరించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు శ్రీనివాసరావు, వెంకటస్వామి, నరసింహారెడ్డి, అర్చన, జయసుధ, అమూల్య, రాధిక, ప్రియదర్శిని, రాంలు, చార్లెస్, సునీత తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా నిరుద్యోగ యువతకు ఉచిత నైపుణ్య శిక్షణ కార్యక్రమాలు

-జిల్లా ఉపాధి కల్పనాధికారి ఎం. రాజశేఖర్

పెద్దపల్లి,ప్రతినిధి జూలై 07 ( తెలంగాణ పత్రిక )



పెద్దపల్లి జిల్లా కలెక్టర్ ప్రాయోజకత్వంలో, నేషనల్ అకాడమీ ఆఫ్ కన్స్ట్రక్షన్ ఆధ్వర్యంలో జిల్లా నిరుద్యోగ యువతకు వివిధ రంగాల్లో నైపుణ్యాభివృద్ధి శిక్షణ కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు జిల్లా ఉపాధి కల్పనాధికారి ఎం. రాజశేఖర్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు.జిల్లాలోని నిరుద్యోగ యువతకు పరిశ్రమల అవసరాలకు అనుగుణంగా నైపుణ్యాలు అందించి ఉపాధి అవకాశాలు కల్పించడమే ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశమని తెలిపారు. శిక్షణ పూర్తయిన అనంతరం అభ్యర్థులకు ఉపాధి మార్గదర్శకత్వం, ప్లేస్‌మెంట్ సహాయం కూడా అందించనున్నట్లు పేర్కొన్నారు.సినిమా టెక్నాలజీ, సాఫ్ట్‌వేర్, కన్స్ట్రక్షన్ ట్రేడ్స్‌లో శిక్షణ కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు తెలిపారు.సినిమా టెక్నాలజీ ఽ సాఫ్ట్‌వేర్ కోర్సులు మూడు నెలల వ్యవధిలో నిర్వహించబడతాయని, ఎస్ఎస్‌సీ, అంతకంటే పై విద్యార్హత కలిగిన అభ్యర్థులు అర్హులని తెలిపారు. ఈ కోర్సుల్లో సినిమాటోగ్రఫీ మాస్టరీ, సౌండ్ రికార్డింగ్, వీడియో ఎడిటింగ్, డిజిటల్ డిజైన్ ఽ సోషల్ మీడియా మేనేజ్‌మెంట్, డబ్బింగ్ ఽ వాయిస్ ఓవర్ నైపుణ్యాల్లో శిక్షణ అందించనున్నట్లు వివరించారు. అదేవిధంగా కన్స్ట్రక్షన్ ట్రేడ్స్‌కింద కన్స్ట్రక్షన్ సేఫ్టీ (6 నెలలు), కన్స్ట్రక్షన్ ఎలక్ట్రిషియన్ (90 రోజులు), సర్వేయర్ (90 రోజులు), సూపర్వైజర్ (స్ట్రక్చర్) (90 రోజులు), ఎం.ఈ.పీ. (మెకానికల్, ఎలక్ట్రికల్, ప్లంబింగ్) (45 రోజులు), స్కాఫోల్డింగ్ స్కిల్ ప్రోగ్రామ్ (90 రోజులు) వంటి కోర్సులు నిర్వహించనున్నట్లు తెలిపారు. ప్రతి కోర్సుకు నిర్దేశించిన విద్యార్హతల ప్రకారం అభ్యర్థులు దరఖాస్తు చేసుకోవచ్చని పేర్కొన్నారు.ఈ శిక్షణ కార్యక్రమాలకు ఈ నెల 15వ తేదీ లోపు దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు. పెద్దపల్లి జిల్లా ఎంప్లాయ్‌మెంట్ కార్యాలయంలో నమోదు చేసుకున్న నిరుద్యోగ యువత ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.సీట్లు పరిమితంగా ఉన్నందున అర్హులైన అభ్యర్థులు ఆలస్యం చేయకుండా వెంటనే దరఖాస్తు చేసుకోవాలని సూచించారు.మరిన్ని వివరాలు, నమోదు కోసం 99633 13318, 90002 94176నంబర్లను సంప్రదించాలని జిల్లా ఉపాధి కల్పనాధికారి ఎం. రాజశేఖర్ ఒక ప్రకటనలో తెలిపారు.

## వర్షాకాలంలో వ్యాధుల నివారణకు అప్రమత్తంగా ఉండాలి: డీఎంహెచ్‌వో డా. జి. ఎంజేలా అల్ఫ్రెడ్

సిరిసిల్ల జిల్లా ప్రతినిధి, జూలై 07, తెలంగాణ పత్రిక



రాజన్న సిరిసిల్ల జిల్లా యెల్లారెడ్డిపేట ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో నిర్వహించిన ఆశా డే సమావేశానికి జిల్లా వైద్య, ఆరోగ్యశాఖ అధికారి డా. జి. ఎంజేలా అల్ఫ్రెడ్ ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, యెల్లారెడ్డిపేట పరిసర ప్రాంతాల ప్రజలు ప్రభుత్వ ఆరోగ్య కేంద్రంలో అందుబాటులో ఉన్న వైద్య సేవలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఆరోగ్య కేంద్ర సిబ్బంది సమయపాలన పాటించి, వారికి నిర్దేశించిన లక్ష్యాలను పూర్తి చేయాలని ఆదేశించారు.వర్షాకాలంలో వాతావరణ మార్పులు, వ్యక్తిగత మరియు పరిసరాల పరిశుభ్రత లోపించడం వల్ల అనేక అంటువ్యాధులు వ్యాప్తి చెందే అవకాశం ఉందని పేర్కొన్నారు. వీటి నివారణకు వైద్య, ఆరోగ్యశాఖతో పాటు పంచాయతీరాజ్, గ్రామీణ నీటి సరఫరా, గ్రామీణ అభివృద్ధి శాఖలు సమన్వయంతో ముందస్తు చర్యలు చేపట్టాలని, అయితే ప్రజల భాగస్వామ్యం, సహకారం కూడా ఎంతో అవసరమని అన్నారు.వర్షాకాలంలో నీటి ద్వారా, దోమల ద్వారా వ్యాపించే అతిసారం, పచ్చకామెర్లు, గ్యాస్ట్రోఎంటరైటిస్, మలేరియా, డెంగ్యూ, చికున్‌గున్యా, ఫైలేరియా, మెదడు వాపు తదితర వ్యాధులు ప్రబలకుండా ప్రత్యేక పారిశుద్ధ్య చర్యలు చేపట్టాలని సూచించారు. క్షేత్రస్థాయిలో సిబ్బంది ప్రతిరోజూ గ్రామాలను సందర్శించి ప్రజల ఆరోగ్య పరిస్థితిని తెలుసుకుని అవసరమైన సలహాలు, మందులు అందించాలని తెలిపారు.మలేరియా, ఫైలేరియా, మెదడు వాపుకు కారణమయ్యే ఎనాఫిలిస్, క్యూలెక్స్ దోమలు నీటి నిల్వలు, మురికి గుంటలు, సెప్టిక్ ట్యాంకుల్లో పెరుగుతాయని, డెంగ్యూ, చికున్‌గున్యా వ్యాప్తి చేసే ఏడిస్ దోమలు ఇళ్లలోని చిన్న నీటి నిల్వల్లో కూడా వృద్ధి చెందుతాయని వివరించారు. ఈ దోమలు ప్రధానంగా పగటి సమయంలో కుడతాయని, డెంగ్యూ వ్యాధిని ఎలిసా పరీక్ష ద్వారా నిర్ధారిస్తారని చెప్పారు.ప్రతి వారం ఒక రోజును "డ్రై డే"గా పాటించి ఇంట్లోని నీటి డ్రమ్ములు, పాత్రలు, కుండీలు తదితర నీటి నిల్వలను పూర్తిగా ఖాళీ చేసి శుభ్రపరిచి ఆరబెట్టిన తర్వాతే మళ్లీ నీటిని నిల్వ చేసుకోవాలని సూచించారు. ఇలా చేయడం వల్ల దోమలు గుడ్లు పెట్టకుండా, లార్వా పెరగకుండా నివారించవచ్చని తెలిపారు.ఈ కార్యక్రమంలో ప్రోగ్రాం అధికారులు డా. నాగేంద్ర బాబు, డా. రామకృష్ణ, డా. వేణుగోపాల్, డా. రామ్‌రెడ్డి, వైద్యాధికారులు, ఆరోగ్య కేంద్ర సిబ్బంది, ఆశా కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

Editor, Printer, publisher and owned by B. VENKATESHAM, printed at RAMANI WEB OFFSET PRINTERS, H. NO. 8-82/11/1,Auto Nagar, village Bommakal, Mdl and District :Karimnagar -500001. Telangana state, published at H. NO. 9-10/7A Krishna nagar, Bommakal village Mdl and district Karimnagar 505001,Telangana state, Editor :B. VENKATESHAM Cell :8341110143